

3 లో **నెల్లూరులో జాతరలా సైకిళ్ల పంపిణీ**

RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM

**విలేకరులు కావలెను**

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0

ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :242 సంపాదకులు: కలిచేటి వెంకయ్య మంగళవారం 28 జులై 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad



# ప్రతిష్టంభనకు తెర

**నేడు కీలక బిల్లుపై చర్చకు అధికార, విపక్షాలు..!**

**న్యూఢిల్లీ:** నీట్ సహా పలు జాతీయ స్థాయి పరీక్షల్లో అక్రమాల నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పాటు కేంద్రం పలు చర్యలు చేపట్టింది. ఇందులో ప్రభుత్వ పరీక్షల నిర్వహణ బిల్లులో కీలక సవరణలు చేసింది. అయితే ఈ బిల్లుపై చర్చకు సోమవారం పార్లమెంట్‌లో అధికార, విపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో సభా కార్యకలాపాలు స్తంభించిపోయాయి. అధికార, విపక్షాలు ఏకాభిప్రాయానికి రావాలని స్పీకర్ కోరినా అంగీకరించకపోవడంతో లోక్ సభ (రాశీని ఘుఎష్టు)లో ప్రతిష్టంభన కొనసాగింది. ఈ నేపథ్యంలో తెరవెనుక అధికార, విపక్షాలు ఇవాళ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. స్పీకర్ ఓం బిర్లా సూచన మేరకు ఈ కీలకమైన బిల్లులో విపక్షాలు సూచిస్తున్న సవరణలకు అధికార ఎన్డీయే అంగీకారం తెలిపినట్లు సమాచారం. దీంతో మంగళవారం లోక్ సభలో ఈ బిల్లుపై చర్చ జరగబోతోంది. ఇందులో ఇండియా కూటమి తరపున విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో పాటు ఇతర ఎంపీలు, అలాగే అధికార ఎన్డీయే నుంచి మంత్రులు మాట్లాడబోతున్నారు. అనంతరం ప్రధాని మోడీ సమాధానం ఇవ్వబోతున్నారు.

ఈ బిల్లుపై జరిగే చర్చలో కాంగ్రెస్ పాల్గొంటుందని ఆ పార్టీ నేతలు తెలిపారు. లోక్‌సభలో 'పబ్లిక్ పరీక్షల (అక్రమ మార్గాల నివారణ) సవరణ బిల్లు, 2026'పై చర్చకు మొత్తం 8 గంటల సమయం కేటాయించారు. అయితే, ప్రతిపక్షాల తుది వ్యూహం మాత్రం మంగళవారం ఉదయం పార్లమెంటులో జరిగే ప్రతిపక్ష సభాపక్ష నాయకుల సమావేశంలో ఖరారు కానుంది. అనంతరం ఈ బిల్లుపై లోక్ సభలో ముందుగా చర్చ ప్రారంభం కానుంది. లోక్ సభలో బిల్లు ఆమోదం తర్వాత ఎల్లుండి రాజ్యసభలో ప్రవేశపెట్టి ఆమోదించే అవకాశం ఉంది.




# భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

**ప్రధాని మోదీకి థింసా, కూచిపూడి నృత్యాలతో ఘన స్వాగతం**

**ఉత్తరాంధ్రకు గర్వకారణంగా అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయం**

**ఏఎస్ఆర్ ఎయిర్ పోర్టుపై ప్రతీ ఇంటికీ చేరేలా విస్తృత ప్రచారం**

**ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి, సింధూరదర్శిని:** ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆగస్ట్ 1న ప్రారంభం అవుతున్న అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఉత్తరాంధ్ర ప్రగతిలో కీలక మైలురాయి అవుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచస్థాయి మిగతా 2లో...

# ఎల్ నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కార్యక్రమాలు

**ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగుల పనితీరు మారాలి**

**ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు**

**అమరావతి, సింధూరదర్శిని:** ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చర్చించారు. ఈ ఏడాది అంతటా ఎల్ నినో ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని అంచనాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే తీసుకున్న చర్యలతో పాటు... రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలను రైతులకు వివరించడంతోపాటు.. ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. దీని నిమిత్తం క్యాంపెయిన్ మోడ్‌లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాల




న్నారు. అలాగే ఏ ప్రాంతాల్లో ఏయే పంట సాగు చేయాలనేదానిపై రైతులకు వివరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పంటల బీమా యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల విషయంలో కొంత గ్యాప్ ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరును చదివి వినిపించినప్పుడు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందనను అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రంపచోడవరంలో విద్యార్థి శివాని ఆత్మహత్య చేసుకున్న ఘటనను సీఎం చంద్రబాబు అధికారుల వద్ద మిగతా 2లో...



# ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు..

-జూరాలకు పోటెత్తిన వరద

-జూరాల ప్రాజెక్టును తాకిన కృష్ణా జలాలు

-ప్రాజెక్టులోకి 22,600 క్యూసెక్కుల వరద ప్రవాహం

-ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలతో నీటి విడుదల

-త్వరలో శ్రీశైలంకు చేరనున్న వరద నీరు

-కొల్లాపూర్ లిఫ్ట్ ద్వారా రిజర్వాయర్లకు నీటి విడుదల

వివరాలు 2 లో

# ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు స్టీమ్ రైస్ అందేలా ఏర్పాట్లు

**రాష్ట్రంలో అమలుకు సన్నహాలు - 1000 మీ మార్డుల ఏర్పాటుకు కేంద్రం సహకారం**

**రేషన్ బియ్యం లో 10 శాతం నూకల బియ్యం ఉండేలా చర్యలు**

**ఢిల్లీ పర్యటనలో పౌర సరఫరాల శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషి, ఉన్నతాధికారులను కలిసిన రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్**

**న్యూఢిల్లీ:** ప్రజాపంపిణీ వ్యవస్థలో ప్రజలకు స్టీమ్ రైస్ అందించడం ద్వారా వారికి పౌర సరఫరాల శాఖ సేవలను మరింత చేరువ చేయొచ్చని, దీని ద్వారా ప్రజలకు నాణ్యమైన బియ్యం అందడంతో పాటు, బియ్యం అక్రమ రవాణా నిరోధానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని దీనికి కేంద్ర పౌర సరఫరాల శాఖ సహకారం ఎంతో అవసరమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా సోమవారం మిగతా 2లో...



# డీఎస్సీ ఆరోపణలపై జగన్‌తో బహిరంగ చర్చకు నేను సిద్ధం

-వైసీపీ హయాంలో లిక్కర్,

-భూకుంభకోణాలపై కూడా చర్చిద్దాం

-అభివృద్ధి - సంక్షేమం మా సిద్ధాంతం, విధ్వంసం, బూతులు గొడ్డలిపార్టీ విధానం

-స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం విజయమే లక్ష్యంగా కేడర్ పనిచేయాలి

-పెనమలూరు నియోజకవర్గ కార్యకర్తల

-సమావేశంలో టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్



**అమరావతి, సింధూరదర్శిని:** డీఎస్సీపై గొడ్డలి పార్టీ అధినేత చేస్తున్న ఆరోపణలపై చర్చకు తాను సిద్ధం అని తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ జగన్‌కు సవాల్ విసిరారు. కంకిపాడు ఆయాన్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన మిగతా 2లో...



## ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు..

హైదరాబాద్, సింధూరదర్శిని: ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా నదికి జలకళ వచ్చింది. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడుతుండటంతో ఎట్టకేలకు కృష్ణా జలాలు తెలంగాణలోని జూరాల ప్రాజెక్టును తాకాయి. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లకు వరద పోటెత్తడంతో అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని వదులుతుండగా, జూరాలకు ఆదివారం రాత్రికి 22,600 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. సోమవారం ఈ ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం జూరాల జలాశయంలో నీటి నిల్వ 5.897 టీఎంసీలకు చేరింది. ఎగువ నుంచి ఇదే స్థాయిలో వరద కొనసాగితే, త్వరలోనే శ్రీశైలం ప్రాజెక్టుకు కూడా ప్రవాహం మొదలయ్యే అవకాశం ఉందని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండిన తర్వాతే ఎత్తిపోతల పథకాలకు, కాలువలకు నీటిని అందిస్తామని ప్రాజెక్టు డీఈ నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. మరోవైపు, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని మహాత్మాగాంధీ లిఫ్టు ఇరిగేషన్ (ఎంజీఎల్ఐ) ద్వారా సోమవారం నుంచి రిజర్వాయర్లకు నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఇన్‌చార్జి ఈఈ లోకిలాల్ తెలిపారు. సింగోటం, జొన్నలబొగుడ, గుడిపల్లి రిజర్వాయర్లను నిరంతరాయంగా నింపుతామని, ఈ నేపథ్యంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. దేశవ్యాప్తంగా సుమారు 90 శాతం మేర రుతుపవనాలు విస్తరించడంతో పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి.

## ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు స్టీమ్ రైస్ అందేలా ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)



ఆయన ఢిల్లీలో కేంద్ర పౌర సరఫరాల శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషి తో పాటు శాఖ ఉన్నతాధికారులను వరుసగా కలిశారు. నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ (ఎన్సీసీఫ్) ఎండీ అనీస్ జోసఫ్‌ని కలిసి రాష్ట్రంలో 1000 "మీమార్టు"ల ఏర్పాటుపై తగిన సహకారం కోరుతూ ఎంఓయూ చేసుకున్నారు. అనంతరం కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ శాఖ జాయింట్ సెక్రటరీ రవిశంకర్, పాలసీ అండ్ ఎఫ్సీఐ జాయింట్ సెక్రటరీ శిఖాని కలిశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టబోయే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మనోహర్ సీఎంఆర్ సేకరణ, స్టీమ్ రైస్ పంపిణీ, మీ మార్టుల ప్రారంభం, రాష్ట్రం నుంచి విదేశాలకు ఎగుమతులు వంటి అనేక అంశాలను చర్చించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి రాష్ట్రంలోని 130 రైతు బజార్లు, 500 ప్రత్యేక పాయింట్ల ద్వారా తక్కువ ధరకే బియ్యం విక్రయాలను చేపడుతున్నవిషయాన్ని కేంద్ర మంత్రివర్యుల వద్ద ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి రావల్సిన అనుమతులు, సహకారం, పెండింగ్ నిధుల విషయాలను ప్రత్యేకంగా మంత్రివర్యుల ముందుంచారు. రాష్ట్రంలోని 41 వేల పాఠశాలలు, 4 వేల వసతి గృహాల్లో శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో స్టీమ్ రైస్ వాడకం ద్వారా అందుతున్న నాణ్యమైన భోజనంపై సానుకూలత ఉందని, దీన్ని ప్రజాపంపిణీ వ్యవస్థకు అనుసంధానం చేసి పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలోని ఒక జిల్లాలో మొదలుపెట్టేలా అనుమతి ఇవ్వాలని కోరారు. దీనికి కేంద్ర మంత్రివర్యుల నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు. బియ్యం సంచులపై ఆర్ఎఫ్ఐడీ ను ముద్రించడం ద్వారా అక్రమ రవాణా అరికట్టడానికి దోహదపడుతుందని, దీన్ని పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో అమలు చేయడానికి అనుమతి ఇవ్వాలన్నారు. రేషన్ బియ్యం లో 10 శాతం నూకల బియ్యం అందిస్తే, ప్రజా పంపిణీలో మంచి ఫలితాలు ఉంటాయని, దీన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే పెండింగ్ ఉన్న నిధులను విడుదల చేయాలని కోరారు. అలాగే వివిధ అంశాలపై కేంద్ర మంత్రివర్యులతో సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. మంత్రి వెంట పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు , పౌర సరఫరాల సంస్థ ఎండీ ఢిల్లీరావు, తదితరులు ఉన్నారు.

## ఎల్ నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కార్యక్రమాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తావించారు. చదువులో టాపర్ అయిన శివాని చనిపోవడం చాలా ఆవేదన కలిగించిందని అన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించేందుకు సైకో మెట్రిక్ టెస్టులను చేయించాలని విద్యా శాఖ ఆదేశించిందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సీఎంకు వివరించారు. మానసిన పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల సేవలు తీసుకోవడంతోపాటు... టీచర్లకు కూడా అవసరమైన మేరకు శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం





(మొదటిపేజీ తరువాయి)

ప్రమాణాలతో నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభంతో రాష్ట్ర విమానయాన రంగంలో నూతన శకం ప్రారంభం అవుతుందని సీఎం స్పష్టం చేశారు. ఆధునిక వసతులతో రూపుదిద్దుకున్న ఈ విమానాశ్రయం ఈ ప్రాంతంలో ప్రయాణ సౌకర్యాలతో పాటు ఉపాధి, పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాలకు ఊతం ఇస్తుందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రతో పాటు తెలుగు జాతికి గర్వకారణంగా మారనున్న విమానాశ్రయం ప్రారంభించేందుకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. ప్రధాని మోదీకి గిరిజన సంప్రదాయ నృత్యం థింసా, కూచిపూడి నృత్యంతో స్వాగతం పలకాలని అధికారులకు సీఎం సూచించారు. గిన్నిస్ రికార్డు సృష్టించేలా ఎక్కువ మందితో థింసా నృత్య ప్రదర్శన ఉండాలని స్పష్టం చేశారు. అలాగే అరకు కాఫీ సహా స్థానిక పర్యాటకానికి బ్రాండింగ్ జరుగుతుందన్నారు.

### ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు విస్తృత ప్రచారం

ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు థీమ్ తో విమానాశ్రయం గురించి ప్రతీ ఇంటా చర్చ జరిగేలా విస్తృత ప్రచారం జరగాలని.. మహిళలు, యువత, పాఠశాల విద్యార్థులు ఇలా వివిధ వర్గాలకు చేరువయ్యేలా వేర్వేరు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అవుట్ రీజ్ కార్యక్రమాలు, క్విజ్, ఉపన్యాస పోటీలు, ఫ్లాష్ మాబ్ లు, డ్రోన్ షోలను నిర్వహించాలన్నారు. స్థానిక పారిశ్రామిక వేత్తలతోనూ రౌండ్ టేబుల్ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు థీమ్‌తో 3-5కే రన్ లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ పోటీల్లో విజయం సాధించిన వారిని కూడా విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వీక్షించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం జరిగేలా చూడాలని సూచించారు. మరోవైపు విమానాశ్రయం టెర్మినల్ భవనం ప్రారంభించిన అనంతరం ఇంధన, ఉపరితల రవాణా మంత్రిత్వశాఖలకు చెందిన రూ.18 వేల కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు కూడా ప్రధాని మోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారని అధికారులు వివరించారు.

### 2.30 గంటల పాటు భోగాపురంలో ప్రధాని పర్యటన

ఆగస్టు 1 తేదీ ఉదయం 10.45 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు ప్రధాని మోదీ చేరుకుంటారు. విమానాశ్రయంలో ఆయనకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబులు స్వాగతం పలకనున్నారు.

10.58 గంటలకు విమానాశ్రయ టెర్మినల్ భవనాన్ని ప్రధాని ప్రారంభించనున్నారు. అనంతరం సీఎం, గవర్నర్ తదితరులతో కలిసి ప్రధాని మోదీ టెర్మినల్ భవనాన్ని పరిశీలించనున్నారు. అక్కడి నుంచి బహిరంగ సభా వేదికకు ఓపెన్ టాప్ వాహనంలో ప్రయాణించనున్న ప్రధాని మోదీకి 13,500 మందికి పైగా గిరిజన మహిళలు, విద్యార్థులు సంప్రదాయ గిరిజన థింసా నృత్యంతో ఘన స్వాగతం పలకనున్నారు. 11.30 నుంచి 12.55 గంటల వరకూ బహిరంగ సభలో పాల్గొని, అనంతరం ప్రధాని 1.10 గంటలకు ఢిల్లీకి తిరిగి వెళ్లనున్నారు.

# డీఎస్సీ ఆరోపణలపై జగన్ తో బహిరంగ చర్చకు నేను సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)



పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ... డీఎస్సీపై ఆరోపణలతోపాటు వైసీపీ హయాంలో లిక్కర్ భూ కుంభకోణాలపై కూడా చర్చకు తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. 2లక్షల టీచర్ పోస్టులు భర్తీచేసిన చరిత్ర టీడీపీది అని, ఐదేళ్ల వైసీపీ హయాంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేని నీచ చరిత్ర జగన్‌ది అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లను అమలుచేసి అత్యంత పారదర్శకంగా డిఎస్సీ నిర్వహిస్తే బురద జల్లుతున్నారు, 150రోజుల్లో విజయవంతంగా డిఎస్సీ నిర్వహిస్తే 150కేసులు వేసి అడ్డుకోవాలని చూశారు, వారు వేసిన కేసులన్నీ గౌరవ న్యాయస్థానాలు కొట్టివేయడం మా చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అభివృద్ధి, సంక్షేమం అయితే, గొడ్డలి పార్టీ విధానం విధ్వంసం, బూతులు, బాబాయిని గొడ్డలిపార్టీతో లేపేయడం, తల్లి,చెల్లిని ఇంటినుంచి తరిమేయడం. వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ కేడర్ పై ఉందన్నారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ కు క్రెడిట్ చోరీ డిజార్డర్ (సీసీడీ) అనే జబ్బు ఉంది. కూటమి ప్రభుత్వం తెచ్చిన ఆర్సెలర్ మిట్టల్, గూగుల్, రాయల్ ఎన్ ఫీల్డ్ పరిశ్రమలను తానే తెచ్చానని చెప్పుకోవడం ఆయనకున్న జబ్బు లక్షణాలని ఎద్దేవా చేశారు. ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళ్తున్నామని, వీటన్నింటినీ పార్టీ కేడర్ ప్రజల్లోకి తీసుకెళ్లాలని లోకేష్ కోరారు.

### పసుపుజెండానే మా బలం, బలగం

పసుపుజెండా, కార్యకర్తలు లేకపోతే వేదికపైన ఉన్న మాకు పదవులు లేవు. ప్రతిపక్షంలో ఉండగా ఎత్తిన పసుపుజెండా దించకుండా అహర్నిశలు పార్టీకోసం కష్టపడింది తెలుగుదేశం కార్యకర్తలు. టిడిపి స్థాపించిన ముహూర్తబలం అద్భుతమైంది. ఓడిపోయిన దగ్గరే గెలవడం మనకు కొత్తకాదు. టిడిపి లేకుండా చేస్తామని ప్రగల్బాలు పలికిన వారి పరిస్థితి ఏమైందో మీకే బాగా తెలుసు. దివంగత ఎన్టీఆర్ జన్మించిన గొప్పనేల కృష్ణాజిల్లా. మీ పట్టుదల, పౌరుషం వేరు. యువగళం పాదయాత్రలో వచ్చినపుడు తెల్లవారుజామున 4గంటలవరకు నన్ను నడిపించారు. ఇక్కడి ప్రజలు అర్ధరాత్రి కూడా నాకోసం ఎదురుచూశారు. మీ అభిమానం జీవితాంతం నా గుండెల్లో ఉంటుంది. నమ్ముకున్న సిద్ధాంతాల కోసం 226రోజులు, 3132 కి.మీ.ల మేర నేను చేపట్టిన యువగళం పాదయాత్రను ముందుండి నడిపించింది కార్యకర్తలే. యాత్రను అడ్డుకోవాలని చూసినపుడు రోడ్డుపైకి వచ్చి నిలబడి వైసిపి సైకోలకు సినిమా చూపించారు. పెనమలూరు నియోజకవర్గంలో 10కి ఆరుసార్లు గెలిచాం. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ నిలబడి పోరాడే వ్యక్తి ఎమ్మెల్యే బోడె ప్రసాద్. సత్యనారాయణ అనే సీనియర్ కార్యకర్త ఇంటికి వెళ్లాను. తన కిడ్నీ దెబ్బతింటే ఎమ్మెల్యే ఆర్థికసాయం చేసి కాపాడారని చెప్పారు.

కార్యకర్తే అధినేత నినాదాన్ని చేతల్లో చూపిస్తున్నాంలి

మారిన కాలానికి అనుగుణంగా 2025 మహానాడులో ఆరుశాసనాలు చేశాం. అందులో నా మనసుకు దగ్గరైంది కార్యకర్తే అధినేత. ఇది మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తున్నాం. చంద్రబాబు, నేను నియోజకవర్గాలకు వెళినపుడు కార్యకర్తలను కలిశాకే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాం. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున అధ్యక్షుడి పక్కన సామాన్య కార్యకర్తలను కూర్చోబెట్టాం. కేంద్ర, రాష్ట్ర మంత్రులు వేదిక ముందు కూర్చున్నారు. కార్యకర్తే అధినేత అనే సిద్ధాంతాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం. ప్రతిపక్షంలో కార్యకర్తల త్యాగాలు చూశాం. తోటచంద్రయ్య మెడపై కత్తిపెట్టి వైసిపికి జైకొట్టమంటే... జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని ప్రాణాలు వదిలారు. ఆయన కుమారుడికి చట్టసవరణ చేసి శాశ్వత ఉద్యోగం ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది. ఆ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలచి, భరోసా ఇచ్చాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి బెదిరింపులను లెక్కచేయకుండా తొడగొట్టి నామినేషన్ వేసిన అంజిరెడ్డి తాత, రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ వదలని పల్నాడు మహిళ మంజులను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి. నా తెలుగుదేశం - నా బాధ్యత అనే నినాదాన్ని అందరూ కలసికట్టుగా ముందుకు తీసుకెళ్లాలి. బూత్, యూనిట్, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రతి ఒక్కరిలో ఆ భావన రావాలి. కార్యకర్తలంతా కూడా సొంత కాళ్లపై నిలబడి, నాయకులుగా ఎదగాలి.

పనిచేసే వారిని గుర్తించేందుకే మై టిడిపి యాప్ తెచ్చాం తెలుగుదేశం పార్టీ నాయకులంతా మైటిడిపి యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా 4లక్షలమంది నాయకులు ఉన్నారు. ఎవరు ఏం చేస్తున్నారో తెలుసుకునేందుకే టెక్నాలజీని అనుసంధానించాం. ప్రమాదంలో చనిపోయిన వారికి 5లక్షలు ఇస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం. వారి పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూలులో చదివిస్తున్నాం. ఫ్యాక్షన్ దాడిలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులను చదివించి ప్రయోజకులను చేశాం. కార్యకర్తల ఆరోగ్యానికి సైతం అత్యంత ప్రాతినిధ్యం ఇస్తున్నాం. కేంద్ర కార్యాలయంలో యూనిట్, బూత్ ఇన్ చార్జిలకు రక్తపరీక్షలు చేయిస్తుంటే 75శాతం మంది షుగర్, బిపి, కొలెస్ట్రాల్ బయటపడుతున్నాయి. ప్రతినియోజకవర్గంలో 3వేలమంది నాయకులకు రక్తపరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగా ఇంటికి పంపించే బాధ్యత తెలుగుదేశం తీసుకుంటుంది.

ఇంటింటికీ తెలుగుదేశంలో ప్రతిఒక్కరూ పాల్గొనాలిలి

నేటినుంచి ప్రారంభమైన ఇంటింటికీ తెలుగుదేశం (డోర్ టు డోర్) కార్యక్రమం ద్వారా పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను పట్టుదల, క్రమశిక్షణతో అమలుచేయాలని కోరుతున్నా. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, గొడ్డలి పార్టీ విధ్వంసం, ఫేక్ ప్రచారాలను ప్రజలకు వివరించాలి. టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తల మధ్య ఐక్యత చాలా అవసరం. నాయకులు, కార్యకర్తలంతా రాష్ట్రంలోని ప్రతి గడప తొక్కాలి.... బాగా పనిచేసిన వారిని ఉత్తమ కార్యకర్తగా గుర్తిస్తా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నిస్థానాల్లో తిరిగి కూటమి గెలిచేలా కష్టపడాలి. ఆర్థిక ఇబ్బందులున్నా 4వేల పెన్షన్, స్త్రీశక్తి, తల్లికి వందనం, చేనేతలకు ఉచిత విద్యుత్, అన్నక్యాంటీన్లు, దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలెండర్లు వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలుచేస్తున్నాం. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు పెద్దఎత్తున పరిశ్రమలను రాష్ట్రానికి రప్పిస్తున్నాం. అయితే భవిష్యత్ ఎన్నికల్లో విజయానికి సంక్షేమం, అభివృద్ధి ఒక భాగం. ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారితో మమేకం కావాలి. వారితో ఎమోషనల్ కనెక్టివిటీ ముఖ్యం. ప్రజలతో అనుబంధం వల్లే మంగళగిరిలో నేను 91వేలమెజారిటీతో విజయం సాధించానని లోకేష్ వివరించారు. ఈ సమావేశంలో మచిలీపట్నం పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, ఎమ్మెల్యే బోడె ప్రసాద్, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ పాల్గొన్నారు.



# చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తాం

## జిల్లా ఎస్‌పి డా.అజిత వేజెండ్ల

నెల్లూరు (సింధూర దర్శిని) 27 జూలై నెల్లూరు జిల్లా; ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించడంతో పాటు, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా విచారించి న్యాయం చేయాలని ప్రజా వినతులు పునరావృతం కాకుండా బాధ్యతా యుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్‌పి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల మరియు ఇతర అధికారుల సమక్షంలో నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 142 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలి.
ప్రతి పిటిషన్‌ను సమగ్రంగా విచారించి త్వరితగతిన పరిష్కరించాలి. బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలి అని ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు సూచనలు ఇచ్చారు. పి జి ఆర్ ఎస్ నందు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్. పి తో పాటు అడిషనల్ ఎస్. పి అడ్మిన్ సౌజన్య ,నెల్లూరు టౌన్ దీక్ష వేమారెడ్డి సీఐ సుబ్బారావు సైబర్ పూర్ణచంద్ర రావు , దశరద రామారావు శ్రీనివాసులు రెడ్డి మరియు పీజీఆర్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలి

## మేయర్ దేవరకొండ సుజాత అశోక్





నెల్లూరు (సింధూర దర్శిని) 27 జూలై నెల్లూరు జిల్లా; రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ దేవరకొండ సుజాత అశోక్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ ప్రజలనుంచి అందుకున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటికి సంబంధించిన విభాగాల అధికారుల ద్వారా శాశ్వత పరిష్కారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విభాగాల వారీగా టిడ్కో హౌసింగ్ 14, టౌన్ ప్లానింగ్ 10, రెవెన్యూ 04, ఇంజనీరింగ్ 05, హెచ్ సెక్షన్ 01, పబ్లిక్ హెల్త్ 02, పెన్షన్ 01, మొత్తం 37 వినతులను మేయర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం రహంతు జానీ, ఈ.ఈ లు శేషగిరిరావు, అనిల్ కుమార్, చంద్రయ్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ దినేష్, టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ రఘునాథరావు, ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ కామాక్షి సమేత కైలాసనాథ స్వామికి విశేష పూజలు



గూడూరు (సింధూర దర్శిని) 27 జూలై నెల్లూరు జిల్లా ; తిప్పవరప్పాడు శ్రీ కామాక్షి సమెత కైలాసనాథ్ స్వామి దేవస్థానము లో ప్రతి సోమవారం దేవస్థాన కమిటీ సుబ్బారెడ్డి మరియు శివారెడ్డి ఆధ్వర్యములో స్వామి వారికి విశేషపూజలు మరియు అన్నదానము కార్యక్రమాలు ,మరియు వీటితోపాటు ధ్యానము ,జ్ఞాన సధ్సంగము జరుగుతున్నాయి , సోమవారం కార్యక్రమములో తిప్పవప్పాడు ,గూడూరు మరియు వివిధ ప్రాంతాలనుండి భక్తులు మరియు ధ్యాన మిత్రులు పాల్గొని జయప్రదం చేశారు ,గూడూరు చాణక్య అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ నుండి సమ్మా ఆజీవ ప్రాజెక్ట్ ఇంచార్జ్ ,మరియు పలువురు ధ్యాన అనుభవాలను తెలియజేశారు.

# గణపయ్యను దర్శించుకున్న సినీ నటుడు సుమన్



కాణిపాకం (సింధూర దర్శిని) 27 జూలై చిత్తూరు జిల్లా; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నటుడు సుమన్ సోమవారం స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు శివప్రసాద్, సూపరిడెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నెల్లూరులో జాతరలా సైకిళ్ల పంపిణీ

## పేద విద్యార్థుల కలలకు చక్రాలు తొడిగిన మంత్రి నారాయణ కుటుంబం



నెల్లూరు( సింధూరదర్శిని) 27 జూలై నెల్లూరు జిల్లా ; "నేను పేదరికాన్ని పుస్తకాల్లో చదవలేదు... జీవితంలో అనుభవించాను. గుడిసెలో పుట్టి, కష్టాల్లో పెరిగి, హరనాథపురం నుంచి వీఆర్సీ వరకు కాలినడకన వెళ్లి చదివిన రోజులు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. నా లాంటి కష్టాలు ఈ తరం పిల్లలకు ఉండకూడదనే ఉద్దేశంతోనే 10వేల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.6 కోట్ల వ్యయంతో ఉచిత సైకిళ్లు అందిస్తున్నాం" అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు.నెల్లూరు నగరంలోని వీఆర్సీ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జాతరను తలపించింది. నెల్లూరు నగర, రూరల్ నియోజకవర్గాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 7 వేల మంది విద్యార్థులకు మంత్రి నారాయణ కుటుంబం సొంత నిధులతో ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేసింది. వేలాది మంది విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి కార్యక్రమానికి తరలిరావడంతో వీఆర్సీ గ్రౌండ్, ట్రంక్ రోడ్డు ప్రాంతం జనసంద్రమైంది. "థాంక్యూ నారాయణ సార్" అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ తన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. తండ్రి ప్రైవేట్ బస్సు కండక్టర్‌గా పనిచేసి తెచ్చిన జీతంతో కుటుంబం గడిచేదని, అప్పుడే బాగా చదివి పేదరికాన్ని జయించాలని సంకల్పించుకున్నానని చెప్పారు. వీఆర్సీలో చదివానని, పదో తరగతిలో ఒకసారి విఫలమైనా పట్టుదలతో చదివి యూనివర్సిటీ ఫస్ట్ సాధించానని, అదే కళాశాలలో లెక్చరర్‌గా పనిచేసి, అనంతరం ప్రైవేట్ ట్యూషన్లతో జీవితంలో ఎదిగానని వివరించారు. ఎన్నికల సమయంలో 80 వేల ఇళ్లకు వెళ్లినప్పుడు ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమవుతున్న పేద విద్యార్థుల పరిస్థితి తనను కలచివేసిందన్నారు. అందుకే వారికి నాణ్యమైన విద్యను ఆస్తిగా అందిస్తానని మాటిచ్చానని తెలిపారు. ఆ సంకల్పంలో భాగంగానే వీఆర్సీని రూ.17 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకొచ్చామని, తన పిల్లలు స్వయంగా పర్యవేక్షించి విద్యాసంస్థను ఆధునీకరించారని చెప్పారు. ప్రస్తుతం అక్కడ 1,100 మంది నిరుపేద విద్యార్థులకు ఉచితంగా ప్రవేశాలు కల్పించామని వెల్లడించారు.అదే స్ఫూర్తితో నగరంలోని మరో 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను దాతల సహకారంతో ఆధునీకరిస్తున్నామని మంత్రి తెలిపారు. వక్ఫ్ బోర్డు స్థలంలో రూ.20 కోట్ల సీఎస్ఆర్ నిధులతో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్‌ను స్విమ్మింగ్ పూల్‌తో నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల మెటీరియల్‌ను ఉచితంగా అందించి, ఆగస్టు 1 నుంచి ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు తనలాగా కాలినడకన పాఠశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఉండాలనే ఉద్దేశంతో కుటుంబ సభ్యులతో చర్చించి 10 వేల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.6 కోట్లతో ఉచిత సైకిళ్లు పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. తొలి విడతగా 7 వేల సైకిళ్లు పంపిణీ చేస్తున్నామని, మిగిలిన 3 వేల సైకిళ్లను జనవరిలో అందజేస్తామని చెప్పారు."ఈ సైకిల్ కేవలం ఒక వాహనం కాదు... మీ కలలకు చక్రాలు. మీ భవిష్యత్తుకు దారి. మీ తల్లిదండ్రుల ఆశలకు బలం. ఒక కుటుంబానికి డబ్బు ఇస్తే కొంతకాలమే ఉపయోగపడుతుంది. కానీ విద్య ఇస్తే తరతరాల భవిష్యత్తు మారుతుంది. నేను ఆస్తులు పంచడం లేదు... విద్య అనే శాశ్వత ఆస్తిని పంచుతున్నాను" అని మంత్రి భావోద్వేగంగా అన్నారు. విద్యార్థులంతా బాగా చదివి డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను అభినందిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పీ-4 కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు తన సొంత నిధులను కూడా పేదల కోసం ఖర్చు చేస్తున్నానని తెలిపారు.
మంత్రి కుమార్తె పొంగూరు సింధుర మాట్లాడుతూ, తన తండ్రి సాధారణ కుటుంబం నుంచి వచ్చి మూడు కిలోమీటర్లు నడిచి పాఠశాలకు వెళ్లి చదువుకున్నారని గుర్తుచేశారు. తనలాంటి కష్టాలు పేద పిల్లలకు రాకూడదనే ఉద్దేశంతోనే 10 వేల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు అందిస్తున్నారని చెప్పారు. ఆయన స్ఫూర్తితో తామూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని తెలిపారు.
మరో కుమార్తె పొంగూరు శరణి మాట్లాడుతూ, నెల్లూరులోని మున్సిపల్ పాఠశాలలను ఆధునీకరించడం ద్వారా పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలన్నదే తమ తండ్రి లక్ష్యమన్నారు. వీఆర్సీని ఆదర్శ విద్యాసంస్థగా తీర్చిదిద్దారని, రెండో విడతలో మరో 3 వేల సైకిళ్లు పంపిణీ చేస్తామని తెలిపారు.
జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ, పీ-4 కార్యక్రమం సమాజంలో సానుకూల మార్పు తీసుకొస్తోందన్నారు. మంత్రి నారాయణ చేపడుతున్న సేవా కార్యక్రమాలు పేద విద్యార్థులను సాధికారత వైపు నడిపిస్తున్నాయని కొనియాడారు. ముఖ్యంగా బాలికలకు సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయని, వారి ఉన్నత విద్యకు ఇవి దోహదపడతాయని చెప్పారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, బాల్యంలో ఎదుర్కొన్న కష్టాలు ఇతర పిల్లలకు రాకూడదనే గొప్ప ఆలోచనతో మంత్రి నారాయణ కుటుంబం చరిత్రలో నిలిచిపోయేలా 10 వేల సైకిళ్లు పంపిణీ చేస్తోందన్నారు. నెల్లూరులో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని తన భుజాలపై వేసుకుని ముందుకు సాగుతున్నారని అభినందించారు.
మేయర్ పొట్లూరి సుజాత మాట్లాడుతూ, మంత్రి నారాయణలాంటి వ్యక్తి నెల్లూరుకు దొరకడం అదృష్టమన్నారు. ఒకే రోజు 7 వేల సైకిళ్లను సొంత నిధులతో పంపిణీ చేయడం చరిత్రాత్మకమని పేర్కొన్నారు.నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒకే రోజు ఇంత భారీ స్థాయిలో సైకిళ్లు పంపిణీ చేసిన దాఖలాలు లేవన్నారు. ఈ ఘనత గిన్నిస్ బుక్‌లో నమోదు కావాల్సిన రికార్డని అభిప్రాయపడ్డారు.రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, నెల్లూరు రూరల్ ప్రాంతానికి 2,500 సైకిళ్లు కేటాయించినందుకు మంత్రి నారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, కార్పొరేట్ స్థాయి విద్యను పేద విద్యార్థులకు ఉచితంగా అందించాలన్న మంత్రి సంకల్పం అభినందనీయమన్నారు. వక్ఫ్ బోర్డు స్థలంలో రూ.20 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు.
ఈ కార్యక్రమంలో నెల్లూరు మున్సిపల్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి, పునీత్, గంటా రవితేజ, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, సంతపేట ఆంజనేయస్వామి ఆలయ చైర్‌పర్సన్ విజేతా రెడ్డి, నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, టీడీపీ నాయకులు జహీర్, బాలాజీ, తిరుమల నాయుడు, కిన్నెర మాల్యాద్రి, మొయినుద్దీన్, కర్తం ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సంతృప్తే ప్రధాన లక్ష్యం



## వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

## ప్రతి అర్జీని జాప్యం లేకుండా నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు( సింధూర దర్శిని) 27 జూలై నెల్లూరు జిల్లా ; అర్జీదారులు సంతృప్తిచెందేలా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లో ని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్‌వో విజయకుమార్, మెప్మా పీడీ కిరణ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్లు వంశీ కృష్ణ, కేశవర్ధనరెడ్డి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పట్ల జాప్యం లేకుండా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేకదృష్టిపెట్టి మానవతా దృక్పథంతో పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ శాఖ పరిధిలో కూడా అర్జీలు పెండింగ్ లో ఉండకూడదన్నారు. ప్రతిరోజూ తమ లాగిన్‌లలో అర్జీలను స్టేటస్ పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కు వగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికా రులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్య ను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ప్రతి అర్జీని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# క్రైం న్యూస్



## 6.5 కిలోల గంజాయి స్వాధీనం

ముగ్గురు నిందితుల అరెస్ట్–ఒకరు పరారీ

టాటా సుమో వాహనం, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం

మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై జిల్లా పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు

సరఫరా నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు లోతైన దర్యాప్తు కొనసాగింపు

మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం అత్యంత అవసరం

జిల్లా పోలీసుల పిలుపు

తిరుపతి( సింధూర దర్శిని) 27 జూలై తిరుపతి జిల్లా ; తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో, రేణిగుంట డీఎస్పీ వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో రేణిగుంట సబ్–డివిజన్ పరిధిలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఈ క్రమంలో, పెనగలూరు మండల పరిధిలోని బెస్తపల్లి గ్రామ సమీపంలో విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను కోడూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. శ్రీనివాసులు, పెనగలూరు ఎస్ఐ అరుణ్ కుమార్ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది అరెస్ట్ చేశారు.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు**

6.5కిలోల గంజాయి, ఒక టాటా సుమో వాహనం, మూడు మొబైల్ ఫోన్లు

– అరెస్టు చేసిన నిందితులు

1. కంచర్ల సుబ్బారెడ్డి(71) – చక్రంపేట గ్రామం, పెనగలూరు మండలం.
2. తోడేటి శేఖర్ ఏ బుజ్జి(50)– బోయినపల్లి గ్రామం, రాజంపేట మండలం.
3. వడివేలు శీలంబర్సన్ ఏ అజయ్ (37) -- సెనగతకులం, వడమధురై పోస్ట్, తిరువళ్లూరు జిల్లా, తమిళనాడు.

– పరారీలో ఉన్న నిందితుడు

సుబ్బారాయుడు, నల్లతిమ్మయ్యగారిపల్లి, నందలూరు మండలం.

ప్రాథమిక విచారణలో నిందితులు గంజాయిని సేకరించి పరిసర గ్రామాలు మరియు ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న ప్రధాన నిర్వాహకులు, సరఫరా మార్గాలు, ఆర్థిక లావాదేవీలు మరియు సంబంధిత నెట్‌వర్క్‌ను పూర్తిగా వెలికితీసేందుకు పోలీసులు లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పరారీలో ఉన్న నిందితుడిని అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి.ఈ సందర్భంగా జిల్లా పోలీసులు మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు వ్యక్తుల ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబాల ఆర్థిక స్థితి, సామాజిక భద్రత, యువత భవిష్యత్తు మరియు సమాజ శాంతి భద్రతలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనను కేవలం పోలీసుల బాధ్యతగా కాకుండా, సమాజంలోని ప్రతి పౌరుడి బాధ్యతగా భావించి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.తల్లిదండ్రులు తమ పిల్లల స్నేహితులు, అలవాట్లు, రోజువారీ కార్యకలాపాలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని, విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు మరియు సమాజ పెద్దలు యువతలో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. యువత తమ విద్య, ఉపాధి, లక్ష్యాలు మరియు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించి మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



గూడూరు (సింధూర దర్శిని) 27 జూలై నెల్లూరు జిల్లా ; రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల మేరకు చిల్లకూరు మండల పరిధిలోని నెలబల్లి రెట్ట పల్లి గ్రామానికి చెందిన కటికాల సుధీర్ కుమార్ (41) తండ్రి శ్రీనివాసులు అను వ్యక్తి ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనంపై కోట క్రాస్ రోడ్డు వద్ద ప్రయాణిస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలియజేశారు.


# ఇండియా స్కిల్స్ కాంపిటీషన్‌కు యువత భారీ సంఖ్యలో నమోదు చేసుకోవాలి: కలెక్టర్



నెల్లూరు( సింధూరదర్శిని) 27 జూలై నెల్లూరు జిల్లా ; యువతలో నైపుణ్యాలను పెంపొందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచే అవకాశాలను కల్పించేందుకు నిర్వహిస్తున్న ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ – 2026–27లో అర్హత కలిగిన యువత అధిక సంఖ్యలో పాల్గొని నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్లా పిలుపునిచ్చారు.సోమవారం తిక్కన ప్రాంగణం లో జిల్లా కలెక్టర్ ఇండియా స్కిల్స్ కాంపిటీషన్–2026–27 పోస్టర్‌ను ఆవిష్కరించిన సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు దేశ, విదేశీ స్థాయిలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తున్నాయని తెలిపారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి రాష్ట్ర, ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో తమ ప్రతిభను చాటుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.భారత ప్రభుత్వం, నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ , స్కిల్ ఇండియా, వరల్డ్ స్కిల్స్ ఇండియా భాగస్వామ్యంతో ఈ పోటీలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఈ పోటీలు యువతలో సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మ కత, నవీన ఆలోచనలు, సమస్యల పరిష్కార సామర్థ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ పోటీల్లో మొత్తం 63 నైపుణ్య విభాగాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ, ఇండస్ట్రీ 4.0, మెకాట్రానిక్స్, రోబోట్ సిస్టమ్స్ ఇంటిగ్రేషన్, క్లౌడ్ కంప్యూటింగ్, ఆటోమొబైల్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్, వెల్డింగ్, వెబ్ టెక్నాలజీస్, మొబైల్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, ఫ్యాషన్ టెక్నాలజీ, బ్యూటీ థెరపీ, హెవీ వెహికల్ టెక్నాలజీ, ప్లంబింగ్, రిన్యూవబుల్ ఎనర్జీ, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించబడతాయని వివరించారు. వయోపరిమితి 01 జనవరి 2003 లేదా ఆ తరువాత జన్మించిన వారు కొన్ని ఎంపిక చేసిన టీమ్ మరియు వ్యక్తిగత నైపుణ్య విభాగాలకు అర్హులు.01 జనవరి 2006 లేదా ఆ తరువాత జన్మించిన వారు మిగతా వ్యక్తిగత నైపుణ్య విభాగాలకు అర్హులు.పోటీల నిర్వహణ దశలు జిల్లా, రాష్ట్ర, ప్రాంతీయ, జాతీయ అంతర్జాతీయ (వరల్డ్ స్కిల్స్) స్థాయిలలో పోటీలు నిర్వహించబడతాయి. జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన అభ్యర్థులు భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ అంతర్జాతీయ వరల్డ్ స్కిల్స్ పోటీలలో పాల్గొనే అవకాశం పొందుతారు. అర్హత కలిగిన యువత పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతి యువకుడు, యువతి సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను ప్రపంచ వేదికపై ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయ కుమార్, జిల్లా ఉపాధి కల్పన అధికారి వినయ్ కుమార్, సెట్నెల్ సిఈవో. నాగేశ్వరరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారి అబ్దుల్ ఖయ్యూం, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నిజాయితీకి ప్రతిరూపం అబ్దుల్ కలాం ఆజాద్

## ఏపీజే అబ్దుల్ కలాంకి ఘన నివాళులు



విజయవాడ సింధూర దర్శిని

విజయవాడ బిజెపి మైనార్టీ మోర్చ కార్యాలయంలో దేశ్ కి నేత మిస్సైల్ మాన్ 11 వ వర్ధంతి సందర్భంగా "డా" ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించిన బిజెపి మైనార్టీ నాయకులు, ఈ సందర్భంగా సంఘటన శాఖ మంత్రి ఎం. మధుకర్ జి మాట్లాడుతూ నిజాయితీకి ప్రతిరూపంగా భారతదేశంలో ఆయనకంటూ ఒక స్థానం నేర్పరచుకున్న ఏ .పి.జే అబ్దుల్ కలాం 11వ వర్ధంతికి మైనార్టీ మర్చ కార్యాలయంలో ఘన నివాళు లు అర్పించడం హృదయానందమని ఆయన తెలిపారు. అనంతరం "డా" ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ "డా" సయ్యద్ తాజుద్దీన్ మాట్లాడుతూ భారతదేశ జన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన దేశ్ కి నేత మిస్సైల్ మాన్ "డా" ఏపీజే అబ్దుల్ కలాం ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకి నడవాలి నిజాయితీకి నిదర్శనం ప్రతి నిమిషం మానవునికి ఎంతో అవసరం విద్యార్థులకు మరింత అవసరమని టైం వేస్ట్ చేయొద్దు ప్రతి నిమిషము మన జీవితానికి ముందడుగు లాంటిది అని విద్యార్థులే ఈ దేశ పట్టుకొమ్మలు అని ఎప్పుడు విద్యార్థులను ప్రోత్సహిస్తూ అన్ని రంగాల్లో యువత విజేతలై ముందుకు సాగాలని విద్యార్థులను ఎప్పుడు ధైర్యవంతంగా ముందు నడవాలి అని విద్యార్థుల పట్ల ఎప్పుడు ప్రేమతో మెలిగి వాళ్ళ ఆలోచనలను వాళ్ళ ఎంచుకున్న రంగాల వైపు దూసుకుపోయి విజయాలను సాధించాలని పట్టుదల కృషితోనే సాధ్యమని గుర్తుచేసి విద్యార్థులకు అయినా తుది శ్వాస వరకు ప్రోత్సహిస్తూనే ఉన్నారు. ఈ దేశానికి యువతరం ఒక బలం యువతరం అనే అడుగు దేశానికి ఒక ఆయుధం లాంటిది ఆ యువతరం మంచి మార్గం వైపు నడిపే బాధ్యత దేశ నాయకులు చేతుల్లోనే ఉంది అని తాజుద్దీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వై శ్రీనివాసులు టైర్డ్ హెడ్ కానిస్టేబుల్, బిజెపి మైనార్టీ మోర్చ నెల్లూరు జిల్లా అధ్యక్షులు లాల్ ఖాజా మస్తాన్, కర్నూలు జిల్లా అధ్యక్షురాలు షాహినా, నంద్యాల జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షురాలు చాందిని బి మరియు హసీనా ,మౌలాలి, మైనార్టీ మోర్చా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో అంతర్రాష్ట్ర జేబుదొంగలు చిటర్స్ ముఠా అరెస్ట్



నకిలీ టీటీడి గుర్తింపు కార్డుతో యాత్రికులను మోసం చేస్తున్న మహిళ సహా ముగ్గురు నిందితులు అరెస్ట్

జేబుదొంగతనాలు, యాత్రికుల మోసాలు, నకిలీ గుర్తింపు కార్డు వినియోగం వెలుగులోకి

నగదు, నకిలీ టీటీడీ ఐడీ, సెల్‌ఫోన్లు, దొంగతనాలకు ఉపయోగించే పరికరాలు స్వాధీనం

భక్తులు అధికారిక టీటీడీ సేవలనే వినియోగించాలని జిల్లా ఎస్పీ, టీటీడీ సీవీడఎస్ఓ వారి సూచన

తిరుపతి( సింధూర దర్శిని) 27 జూలై తిరుపతి జిల్లా ; తిరుమల టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా, విశ్వసనీయ సమాచారంపై తక్షణ స్పందన చూపిన తిరుమల టూ టౌన్ పోలీసు బృందం సోమవారం రాంభగీచ కార్ పార్కింగ్ ప్రాంతంలో అంతర్రాష్ట్ర నేర ముఠాకు చెందిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

అరెస్టు చేసిన నిందితులు

1. బాలాజీ అకాడే (33) -- కర్ణాటక రాష్ట్రం
2. అప్పాషా మానే (65) -- మహారాష్ట్ర రాష్ట్రం
3. కల్తీ రెడ్డి కీర్తి (31) -- నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

ప్రాథమిక విచారణలో నిందితులు తిరుమలకు విచ్చేసే భక్తుల రద్దీని ఆసరాగా చేసుకొని బాలాజీ బస్ స్టాండ్, ఉచిత బస్సులు మరియు ఇతర రద్దీ ప్రాంతాల్లో జేబుదొంగతనాలు, పర్సుల చోరీలు, బ్యాగులు కత్తిరించి నగదు, విలువైన వస్తువులు అపహరిస్తున్నట్లు అంగీకరించారు.దర్యాప్తులో మహిళా నిందితురాలు నకిలీ టీటీడీ గుర్తింపు కార్డు తయారు చేసుకుని తాను టీటీడీ ఉద్యోగినినని నమ్మిస్తూ వీఐపీ దర్శనం, ప్రత్యేక దర్శన టికెట్లు, వసతి గదులు ఏర్పాటు చేస్తానని యాత్రికులను మభ్యపెట్టి, ఫోన్‌పే ద్వారా డబ్బులు వసూలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది.

నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు

ఒక దొంగిలించిన పర్సు.

నగదు రూ.5,100/–, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్. డ్రైవింగ్ లైసెన్స్.పాన్ కార్డు.నకిలీ టీటీడీ గుర్తింపు కార్డు.

మూడు సెల్‌ఫోన్లు (2 POCO, 1 Lava).

కట్టర్, చిన్న కత్తి, బ్లేడ్‌లు., గిల్ట్ నగలు.

నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడంతో పాటు, స్వాధీనం చేసుకున్న సొత్తును జప్తు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచడమైనది. ప్రాథమిక విచారణలో నిందితులు గతంలో కూడా వివిధ ప్రాంతాల్లో ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు గుర్తించగా, వారి నేర చరిత్రపై మరింత లోతైన దర్యాప్తు కొనసాగుతోంది.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మరియు ఽ మురళీకృష్ణ, . మాట్లాడుతూ, తిరుమలకు వచ్చే భక్తులు విఐపి దర్శనం, ప్రత్యేక దర్శన టికెట్లు, వసతి గదులు ఇప్పిస్తామని చెప్పే అపరిచితులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మరాదని సూచించారు. టీటీడీ సేవలను అధికారిక కౌంటర్లు, అధికారిక వెబ్‌సైట్ మరియు అధికారిక మార్గాల ద్వారానే పొందాలని తెలిపారు.ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా మోసానికి గురైనట్లయితే వెంటనే సమీప పోలీసు అధికారులకు లేదా డయల్–112కు సమాచారం అందించాలని కోరారు.

# మనుషుల తెలివితేటలు తగ్గుతున్నాయా?.. అధ్యయనాల్లో ఆందోళనకర నిజాలు!



**పలు అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రజల సగటు ఐక్యూ స్కోర్లు తగ్గుతున్నాయని వెల్లడి**

**దీనికి జన్యువులు కాకుండా పర్యావరణ, జీవనశైలి మార్పులే ప్రధాన కారణమని నిర్ధారణ**

**స్మార్ట్‌ఫోన్లు, డిజిటల్ పరధ్యానం మేధో నైపుణ్యాలను దెబ్బతీస్తున్నాయంటున్న పరిశోధకులు**

గత శతాబ్దంలో మెరుగైన విద్య, వైద్యం, పౌష్టికాహారం వంటి కారణాలతో పారిశ్రామిక దేశాల్లో ప్రజల సగటు మేధో సామర్థ్యం (ఐక్యూ) గణనీయంగా పెరిగింది. దీన్ని 'ఫ్లిన్ ఎఫెక్ట్' అని పిలుస్తారు. అయితే, గత కొన్ని దశాబ్దాలుగా యూరప్, ఉత్తర అమెరికాలోని కొన్ని దేశాల్లో ఈ ధోరణి తిరగబడుతోంది. ఐక్యూ స్కోర్లు తగ్గడం ప్రారంభం కావడంతో, ఆధునిక జీవనశైలి మన మేధో నైపుణ్యాలను దెబ్బతీస్తోందా అనే చర్చ మొదలైంది. ఫ్యూచురా సైన్సెస్, ఇతర దీర్ఘకాలిక అధ్యయనాలను ఉటంకిస్తూ టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రచురించిన ఒక నివేదిక ఈ ఆందోళనకర మార్పులను విశ్లేషించింది.

### అధ్యయనాల్లో ఏం తేలింది?

ఈ మార్పును స్పష్టంగా చూపిన కీలక అధ్యయనం నార్వేలో జరిగింది. 1962 నుంచి 1991 మధ్య జన్మించిన 7,30,000 మంది పురుషుల సైనిక సేవా పరీక్షల డేటాను పరిశీలించగా, 1970ల మధ్య వరకు జన్మించిన వారిలో ఐక్యూ స్కోర్లు పెరిగాయని, ఆ తర్వాత పుట్టిన వారిలో ఏటా సగటున 0.3 పాయింట్ల చొప్పున తగ్గుతూ వచ్చాయని తేలింది. ఇదే విధమైన ధోరణి 1990ల మధ్య నుంచి డెన్మార్క్, ఫిన్‌లాండ్, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డమ్‌లలో కూడా కనిపించింది. జర్మనీలో స్కోర్లు దాదాపు నిలకడగా ఉన్నాయి.

ఈ తగ్గుదలకు జన్యుపరమైన కారణాలు లేవని పరిశోధకులు నొక్కి చెబుతున్నారు. నార్వే అధ్యయనంలో ఒకే కుటుంబంలో పెరిగిన అన్నదమ్ములను పోల్చి చూసినప్పుడు, పెద్దవారితో పోలిస్తే చిన్నవారికి తక్కువ స్కోర్లు వచ్చినట్లు గుర్తించారు. దీన్ని బట్టి ఇది వ్యక్తిగత జన్యువుల సమస్య కాదని, విస్తృతమైన పర్యావరణ, జీవనశైలి మార్పుల ఫలితమేనని నిర్ధారించారు.

### తగ్గుదలకు కారణాలేంటి?

నిపుణులు ఈ 'రివర్స్ ఫ్లిన్ ఎఫెక్ట్'కు అనేక ఆధునిక కారణాలను పేర్కొంటున్నారు.

కాగ్నిటివ్ ఆఫ్‌లోడింగ్: సమాచారాన్ని గుర్తుంచుకోవడానికి, సమస్యలను పరిష్కరించడానికి సొంత మెదడుకు బదులుగా స్మార్ట్‌ఫోన్లు, సెర్చ్ ఇంజిన్లపై ఎక్కువగా ఆధారపడటం. దీనివల్ల సహజ మేధో నైపుణ్యాలకు పదును తగ్గుతోంది.

డిజిటల్ పరధ్యానం: నిరంతర నోటిఫికేషన్లు, సోషల్ మీడియా ఫీడ్లు, చిన్న నిడివి వీడియోలు (షార్ట్-ఫామ్ కంటెంట్) ఏకాగ్రతను, వర్కింగ్ మెమరీని దెబ్బతీస్తున్నాయి. ఐక్యూ పరీక్షల్లో ఈ సామర్థ్యాలే కీలకం.

చదివే అలవాట్లు మారడం: ఒకప్పుడు పుస్తకాలు, పెద్ద వ్యాసాలను లోతుగా చదివే అలవాటు ఉండేది. ఇప్పుడు హెడ్‌లైన్లు, చిన్న పోస్టులను వేగంగా స్కాన్ చేయడానికే పరిమితమవుతున్నారు. ఇది ముఖ్యంగా భాషా నైపుణ్యాలపై ప్రభావం చూపుతోంది.

ఇతర అంశాలు: విద్యావిధానాల్లో లోతైన విశ్లేషణకు బదులుగా త్వరితగతిన సమాధానాలు చెప్పడాన్ని ప్రోత్సహించడం, నిద్రలేమి, సరైన ఆహారం, శారీరక శ్రమ కొరవడటం, ఒత్తిడి వంటివి కూడా ఈ పరిస్థితికి దోహదం చేస్తున్నాయి. ఈ మార్పులు పర్యావరణ సంబంధితమైనవి కాబట్టి, జీవనశైలిలో సానుకూల మార్పుల ద్వారా తిరిగి మేధో నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం సాధ్యమేనని పరిశోధకులు భరోసా ఇస్తున్నారు. లోతైన ఏకాగ్రత, పుస్తక పఠనం, శారీరక ఆరోగ్యం, తగినంత నిద్ర వంటి అలవాట్లు ఈ ధోరణిని తిప్పికొట్టగలవని వారు సూచిస్తున్నారు.

# 'ఇండియన్ ఐడల్ 16' విన్నర్ జ్యోతిర్మయి నాయక్.. ఆమె ప్రొఫైల్ ఇదే!

**ఒడిశా నుంచి ఈ టైటిల్ గెలుచుకున్న తొలి కంటెస్టెంట్‌గా రికార్డు - ట్రోఫీతో పాటు రూ. 20 లక్షల నగదు బహుమతి అందుకున్న గాయని**

**జ్యోతిర్మయి ఒక ప్రొఫెషనల్ సింగర్‌తో పాటు మ్యూజిక్ థెరపిస్ట్ కూడా - అలియా భట్, దీపికా పదుకొణెలకు ప్లేబ్యాక్ పాడాలని ఉందని వెల్లడి**



ప్రముఖ సింగింగ్ రియాలిటీ షో 'ఇండియన్ ఐడల్ సీజన్ 16' విజేతగా ఒడిశాకు చెందిన జ్యోతిర్మయి నాయక్ నిలిచారు. నిన్న అట్టహాసంగా జరిగిన గ్రాండ్ ఫినాలేలో ఆమె ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో ఆమె రూ. 20 లక్షల నగదు బహుమతిని కూడా గెలుచుకున్నారు. ఫైనల్‌లో తనిష్క్ శుక్లా, అన్షికా చోంకర్, మన్‌రాజ్ వీర్ సింగ్, మైన్కమ్ బోసు, సుహైల్ సూఫీలతో పోటీపడి జ్యోతిర్మయి విజేతగా అవతరించారు. ఇండియన్ ఐడల్ చరిత్రలో ఒడిశా నుంచి టైటిల్ గెలుచుకున్న తొలి కంటెస్టెంట్‌గా ఆమె రికార్డు సృష్టించి, తన రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.

### విజేత ప్రస్థానం..

ఒడిశాలోని భువనేశ్వర్‌కు చెందిన 25 ఏళ్ల జ్యోతిర్మయి నాయక్, ఇండియన్ ఐడల్ ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందకముందే ఒడిశా ప్రాంతీయ సంగీత పరిశ్రమలో సుపరిచితురాలు. ఆమె ఒక గాయని మాత్రమే కాదు, శిక్షణ పొందిన మ్యూజిక్ థెరపిస్ట్ కూడా. సంగీతం ద్వారా మానసిక, భావోద్వేగ సమస్యలకు చికిత్స అందించడంలో ఆమెకు నైపుణ్యం ఉంది. 'ఎపిక్ ఆరా లైఫ్' అనే ఎంటర్‌టైన్‌మెంట్ వెబ్‌సైట్ కథనం ప్రకారం.. రూర్కెలాలో జన్మించిన జ్యోతిర్మయి తల్లిదండ్రులు చక్రధర్ నాయక్, గౌరీ నాయక్. సంగీతంపై మక్కువ ఉన్న ఆమె తండ్రి, ఆమెను వృత్తిపరంగా ఈ రంగంలో ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించారు.

'డెక్కన్ క్రానికల్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జ్యోతిర్మయి తన సంగీత ప్రయాణం గురించి పంచుకున్నారు. మూడో తరగతిలో ఉన్నప్పుడే రూర్కెలాలో బుద్ధ ప్రసాద్ రావు వద్ద హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం నేర్చుకోవడం ప్రారంభించినట్లు తెలిపారు. భువనేశ్వర్ వెళ్లాక తన ప్రస్తుత గురువు బాలకృష్ణ భైరా వద్ద శిక్షణ కొనసాగించారు. అదే సమయంలో గురు శారదా ప్రసన్న సాహు వద్ద బాలీవుడ్ పాటలపై ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. "ఆయన 2023లో మరణించినా, ఆయన బోధనలు నన్ను నడిపిస్తూనే ఉన్నాయి. పాటను ఎలా పాడాలో కాదు, భావాలను ఎలా అందంగా పలికించాలో ఆయన నేర్పించారు" అని జ్యోతిర్మయి గుర్తుచేసుకు న్నారు. జ్యోతిర్మయి భువనేశ్వర్‌లోని కీట్ యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేశారు. ఆ తర్వాత చెన్నై స్కూల్ ఆఫ్ మ్యూజిక్ థెరపీ నుంచి సర్టిఫికేషన్ పొందారు. భవిష్యత్తులో అలియా భట్, దీపికా పదుకొణెలకు ప్లేబ్యాక్ సింగర్‌గా పాడాలనేది తన కల అని ఆమె తెలిపారు. "ఇండియన్ ఐడల్ గెలవడం ఒక కల నిజమైనట్లుగా ఉంది" అని తన ఆనందాన్ని పంచుకున్నారు.

# అంతరిక్షం నుంచి తిరిగిరావడం అంత ప్రమాదకరమా?

**అంతరిక్షం నుంచి భూమికి చేరాలంటే వేగాన్ని తగ్గించుకోవాలి**


**డీ-ఆర్బిట్ బర్న్ ద్వారా క్యాప్సూల్ వేగాన్ని స్వల్పంగా తగ్గిస్తారు**

**వాతావరణంలోని గాలి ఒత్తిడికి గురై 2,000 డిగ్రీల వేడిని సృష్టిస్తుంది**

**రాపిడి వల్ల కాకుండా, గాలి కుదించుకుపోవడం వల్లే క్యాప్సూల్ మండుతుంది**

**వ్యోమగాములున్న భాగం మాత్రమే భూమిని సురక్షితంగా చేరుకుంటుంది**

అంతరిక్షంలో సుదీర్ఘ కాలం గడిపిన వ్యోమగాములు భూమికి తిరిగి రావడం మనం టీవీల్లో చూస్తుంటాం. ఆ సమయంలో వారి క్యాప్సూల్ ఒక నిప్పు కణంలా, ఉల్కలా మండుతూ భూమి వైపు దూసుకురావడం కనిపిస్తుంది. ఇంతటి భయంకరమైన వేడిని తట్టుకుని వారు ఎలా సురక్షితంగా బయటపడతారనేది ఆశ్చర్యం కలిగిస్తుంది. అంతరిక్షం నుంచి తిరుగు ప్రయాణం ఎందుకంత ప్రమాదకరమో, ఆ సమయంలో అసలేం జరుగుతుందో తెలుసుకుందాం. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం గంటకు సుమారు 28,000 కిలోమీటర్ల వేగంతో భూమి చుట్టూ తిరుగుతుంది. అంతే వేగంతో ప్రయాణించే వ్యోమనౌక భూమిపైకి తిరిగి రావాలంటే వేగాన్ని



పెంచుకోవడం కాదు, తగ్గించుకోవాలి. ఇందుకోసం క్యాప్సూల్ తన ప్రయాణ దిశకు వ్యతిరేకంగా ఇంజిన్లను మండించి, వేగాన్ని సెకనుకు 100 మీటర్ల చొప్పున తగ్గించుకుంటుంది. ఈ ప్రక్రియను "డీ-ఆర్బిట్ బర్న్" అంటారు. ఈ స్వల్ప వేగ నియంత్రణతో క్యాప్సూల్ నెమ్మదిగా భూమి గురుత్వాకర్షణ శక్తి పరిధిలోకి జారుకుంటుంది.దభూ వాతావరణంలోకి ప్రవేశించడానికి కొద్ది క్షణాల ముందు, మూడు భాగాలుగా ఉండే క్యాప్సూల్ నుంచి రెండు భాగాలు విడిపోతాయి. వ్యోమగాములు ప్రయాణించే గంట ఆకారంలో ఉండే "డిసెంట్ మాడ్యూల్" అనే భాగం మాత్రమే భూమిని చేరేలా ప్రత్యేకంగా నిర్మిస్తారు. మిగిలిన రెండు భాగాలు వాతావరణంలోకి ప్రవేశించగానే మండి బూడిదైపోతాయి.

### మండుతున్నట్టు ఎందుకు కనిపిస్తుంది?

వాతావరణంలోకి ప్రవేశించేటప్పుడు ఏర్పడే మంటలకు రాపిడి కారణమని చాలామంది భావిస్తారు, కానీ అది నిజం కాదు. క్యాప్సూల్ అత్యంత వేగంగా కిందకి దూసుకువస్తున్నప్పుడు, దాని ముందున్న గాలి తీవ్రమైన ఒత్తిడికి గురై బలంగా కుదించుకు పోతుంది. ఏదైనా వాయువును వేగంగా కుదిస్తే అది విపరీతంగా వేడెక్కుతుంది. ఇదే సూత్రం ఇక్కడ పనిచేస్తుంది. ఇలా ఒత్తిడికి గురైన గాలి ఒక గోడలా ఏర్పడి 'ప్లాస్మా'గా మారుతుంది.

ప్లాస్మా అంటే అణువులు సైతం విచ్ఛిన్నమయ్యేంత తీవ్రమైన వేడితో కూడిన వాయువు. ఈ ప్లాస్మా ఉష్ణోగ్రత దాదాపు 1,500 నుంచి 2,000 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుంది. ఈ భరించలేని వేడి వల్లే క్యాప్సూల్ ఉల్కలా మండుతున్నట్టు కనిపిస్తుంది. ఈ అగ్నిపరీక్షను తట్టుకునేలా అత్యంత పటిష్ఠమైన ఉష్ణ కవచాలతో డిసెంట్ మాడ్యూల్‌ను తయారుచేస్తారు. అందుకే వ్యోమగాములు సురక్షితంగా భూమిని చేరగలుగుతారు.



# భారత కరెన్సీపై పదేళ్ల ఆంక్షలకు తెర..

**రూ. 500 నోట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపాల్**

**భారత కరెన్సీపై ఆంక్షలు సడలించిన నేపాల్**

**రూ. 200, రూ. 500 నోట్ల వినియోగానికి అనుమతి**

**రూ. 25,000 వరకు తీసుకెళ్లేందుకు అవకాశం**

**భారత పర్యాటకులు, వ్యాపారులకు పెరగనున్న సౌలభ్యం**

**2016 నోట్ల రద్దు తర్వాత విధించిన నిబంధనలకు ముగింపు**

భారత కరెన్సీ వినియోగంపై నేపాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు పదేళ్లుగా కొనసాగుతున్న ఆంక్షలను సడలిస్తూ, రూ. 200, రూ. 500 విలువైన భారత కరెన్సీ నోట్లను దేశంలోకి తీసుకురావడానికి, తీసుకెళ్లడానికి అనుమతించింది. భారతీయులు, నేపాలీ పౌరులు ఇరు దేశాల మధ్య ప్రయాణించేటప్పుడు రూ. 25,000 పరిమితికి లోబడి ఈ నోట్లను తమ వెంట ఉంచుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో 2016లో భారత్ చేపట్టిన నోట్ల రద్దు అనంతరం విధించిన నిబంధనలకు తెరపడినట్లయింది. నేపాల్ రాష్ట్ర బ్యాంక్ (ఎన్‌ఆర్‌బీ) ఈ మేరకు ఒక అధికారిక ప్రకటనను తిరిగి జారీ చేసింది. 2016 నవంబర్ 9 తర్వాత ముద్రించిన కొత్త రూ. 200, రూ. 500 నోట్లకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేసింది. నోట్ల రద్దుకు ముందు చెలామణిలో ఉన్న పాత రూ. 500, రూ. 1,000 నోట్లపై నిషేధం యథావిధిగా కొనసాగుతుందని పేర్కొంది. వాస్తవానికి ఈ నిబంధనలు ఫిబ్రవరి 11నే నేపాల్ గెజిట్‌లో ప్రచురితమైనప్పటికీ, అమలులో స్పష్టత కోసం కేంద్ర బ్యాంక్ మరోసారి ఈ ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పులపై ఎన్‌ఆర్‌బీ ప్రతినిధి గురు ప్రసాద్ పౌడెల్ మాట్లాడుతూ.. నేపాల్ పౌరులు భారత్ నుంచి మాత్రమే ఈ కరెన్సీని దేశంలోకి తీసుకురావాలని, అలాగే నేపాల్ నుంచి భారత్‌కు తప్ప మరే ఇతర దేశానికీ తీసుకెళ్లరాదని స్పష్టం చేశారు. ఈ తాజా నిర్ణయంతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారం, పర్యాటకం మరింత సులభతరం కానుంది. ముఖ్యంగా నేపాలీ వ్యాపారులు, భారత పర్యాటకులకు ఇది ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది. భారత్, నేపాల్ మధ్య స్వేచ్ఛాయుత సరిహద్దు ఉండటంతో పాటు ప్రజల మధ్య, వాణిజ్యపరంగా బలమైన సంబంధాలు ఉన్నాయి. భారత్, నేపాల్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. నోట్ల రద్దు తర్వాత కేవలం రూ. 100, అంతకంటే తక్కువ విలువైన నోట్లను మాత్రమే అనుమతించడంతో ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు మొత్తం నగదు పరిమితి రూ. 25,000గా ఉన్నప్పటికీ, అధిక విలువ కలిగిన నోట్లను అనుమతించడం వల్ల సరిహద్దుల్లో నగదు లావాదేవీలు సులభతరం కానున్నాయి. ఇతర విదేశీ కరెన్సీల విషయంలో ఎటువంటి డిక్లరేషన్ లేకుండా 5,000 డాలర్ల వరకు దేశంలోకి తీసుకువచ్చే నిబంధన యథాతథంగా కొనసాగుతుంది.

## జింబాబ్వే పర్యటనలో ఘోరంగా ఆడడంపై అభిషేక్ శర్మ భావోద్వేగ స్పందన

-జింబాబ్వేతో టీ20 సిరీస్‌లో దారుణంగా విఫలమైన టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ

-మూడు మ్యాచ్‌ల్లో వరుసగా 1, 8, 2 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు

-తన వైఫల్యంపై ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగ పోస్ట్ చేసిన అభిషేక్

-యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ రాకతో ఓపెనింగ్ స్థానానికి పెరిగిన పోటీ

--బలంగా పునరాగమనం చేస్తానని, జట్టు గెలుపు సంతోషాన్నిచ్చిందని వెల్లడి



టీమిండియా యువ విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ తీవ్ర ఫామ్ లేమితో సతమతమవుతున్నాడు. జింబాబ్వేతో ముగిసిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో దారుణంగా విఫలమవ్వడంపై తొలిసారిగా మౌనం వీడాడు. తన ప్రదర్శన పట్ల తీవ్ర నిరాశను వ్యక్తం చేస్తూ, బలంగా పునరాగమనం చేస్తానని ధీమా వ్యక్తం చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్ పెట్టాడు. జింబాబ్వే పర్యటనలో టీమిండియా 3-0 తేడాతో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసి సత్తా చాటింది. ఈ సిరీస్‌లో 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. మూడు మ్యాచ్‌ల్లో వరుసగా 50 (18 బంతుల్లో), 20 (9 బంతుల్లో), 81 (49 బంతుల్లో) పరుగులు చేసి ‘ప్లేయర్ ఆఫ్ ది సిరీస్’గా నిలిచాడు. అయితే, అతని ఓపెనింగ్ భాగస్వామి అభిషేక్ శర్మ మాత్రం పూర్తిగా తేలిపోయాడు. మూడు మ్యాచ్‌ల్లో వరుసగా 1, 8, 2 పరుగులు మాత్రమే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. అభిషేక్ వైఫల్యం కేవలం ఈ సిరీస్‌కే పరిమితం కాలేదు. గత ఆరు టీ20 మ్యాచ్‌లను పరిశీలిస్తే, అతని స్కోర్లు 10, 16, 3, 1, 8, 2గా ఉన్నాయి. ఒకప్పుడు బౌలర్లపై విరుచుకుపడే అభిషేక్, ప్రస్తుతం పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. సిరీస్ ముగిసిన అనంతరం తన వైఫల్యంపై అభిషేక్ శర్మ ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించాడు. “ప్రజలు మీపై ఎంతో నమ్మకం పెట్టుకున్నప్పుడు, దాన్ని నిలబెట్టుకోలేకపోతే చాలా బాధగా ఉంటుంది. అయితే, పట్టు వదలకుండా ప్రయత్నించే వారికి ఈ ఆట ఎప్పుడూ ప్రతిఫలం ఇస్తుంది. జట్టు సిరీస్ గెలిచినందుకు సంతోషంగా ఉంది. మరింత బలంగా తిరిగొస్తాను” అని రాసుకొచ్చాడు. ఒకవైపు అభిషేక్ ఫామ్ కోల్పోవడం, మరోవైపు వైభవ్ సూర్యవంశీ అరంగేట్రంతోనే అదరగొట్టడం, అలాగే టీ20 ప్రపంచకప్‌లో రాణించిన సంజూ శాంసన్ వంటి ఆటగాళ్లు అవకాశాల కోసం ఎదురుచూస్తుండటంతో ఓపెనింగ్ స్థానానికి పోటీ తీవ్రమైంది. భారత జట్టుకు తదుపరి టీ20 సిరీస్‌లు సెప్టెంబర్‌లో ఆసియా క్రీడలు, అక్టోబర్‌లో వెస్టిండీస్‌తో ఉన్నాయి. ఈ విరామ సమయంలో తన బలహీనతలను అధిగమించి, తిరిగి ఫామ్‌లోకి రావడానికి అభిషేక్‌కు మంచి అవకాశం లభించినట్లయింది. తనదైన దూకుడైన శైలితో మళ్లీ పరుగుల వరద పారించాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# నిశ్శబ్దంగా ముంచుకొస్తున్న ‘ఏట్రియల్ ఫిబ్రిలేషన్’.. భారత్‌లో 80 లక్షల మందికి ఏఎఫ్ ముప్పు

గుండె లయ తప్పే ఏట్రియల్ ఫిబ్రిలేషన్ పై పెరుగుతున్న ఆందోళన

భారత్‌లో దాదాపు 80 లక్షల మంది బాధితులు

ఏఎఫ్ వల్ల పక్షవాతం వచ్చే ప్రమాదం ఐదు రెట్లు అధికం

రక్తాన్ని పలుచన చేసే మందులతో పక్షవాతాన్ని 70 శాతం నివారించే అవకాశం

జీవనశైలి మార్పులతో ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌కు చెక్!



గుండె వేగంగా కొట్టుకోవడం, ఛాతీలో దడ, లేదా కారణం లేకుండా ఆయాసం రావడం వంటి లక్షణాలను చాలామంది తేలిగ్గా తీసుకుంటారు. కానీ, ఇవి ‘ఏట్రియల్ ఫిబ్రిలేషన్’ (ఏఎఫ్) అనే తీవ్రమైన గుండె జబ్బుకు సంకేతాలు కావచ్చు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత సాధారణమైన ఈ గుండె లయ రుగ్మత, నివారించగలిగే పక్షవాతానికి ఒక ప్రధాన కారణంగా మారుతోంది. గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ (జీబీడీ) అధ్యయనం ప్రకారం, భారతదేశంలో సుమారు 80 లక్షల మంది ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌తో జీవిస్తున్నారు. వృద్ధాప్యం, ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు వంటి సమస్యలు పెరగడంతో ఈ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### ఏమిటీ ఏట్రియల్ ఫిబ్రిలేషన్?

డ్యూక్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ క్రిస్టోఫర్ గ్రాంగెర్ ప్రకారం, గుండె పై గదుల్లో (ఏట్రియా) అసాధారణమైన ఎలక్ట్రికల్ సంకేతాలు ఏర్పడినప్పుడు ఏట్రియల్ ఫిబ్రిలేషన్ సంభవిస్తుంది. “దీనివల్ల గుండె పై గదులు ఒక క్రమపద్ధతిలో కాకుండా అస్తవ్యస్తంగా, వేగంగా కొట్టుకుంటాయి” అని ఆయన వివరించారు. కొంతమందిలో గుండె దడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, త్వరగా అలసిపోవడం వంటి లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. అయితే చాలా మందిలో ఇది ‘సైలెంట్ ఏఎఫ్’గా ఉంటుంది. అంటే, ఎలాంటి లక్షణాలు బయటకు కనిపించవు. తీవ్రమైన సమస్యలు ఎదురయ్యే వరకు ఈ వ్యాధి ఉన్నట్టు కూడా తెలియదు. అసాధారణ గుండె లయను గుర్తించే స్మార్ట్‌వాచ్‌ల ద్వారా కూడా ఈ పరిస్థితిని ముందుగా పసిగట్టే అవకాశం ఉందని డాక్టర్ గ్రాంగెర్ తెలిపారు.

### ప్రధాన ప్రమాదం పక్షవాతమే

ఏట్రియల్ ఫిబ్రిలేషన్ వల్ల ఎదురయ్యే అతిపెద్ద ప్రమాదం పక్షవాతం. గుండె గదులు సరిగా సంకోచించనప్పుడు, రక్తం అక్కడే నిలిచిపోయి గడ్డకట్టే అవకాశం ఉంది. ఈ రక్తం గడ్డకట్టిన ముక్క మెదడుకు ప్రయాణించి రక్తనాళాలను అడ్డుకుంటే, ఇస్కీమిక్ స్ట్రోక్ (పక్షవాతం) వస్తుంది. ఏట్రియల్ ఫిబ్రిలేషన్ వల్ల పక్షవాతం వచ్చే ప్రమాదం ఐదు రెట్లు పెరుగుతుందని, ప్రతి ఐదు పక్షవాత కేసులలో ఒకటి దీనితో సంబంధం కలిగి ఉంటుందని డాక్టర్ గ్రాంగెర్ తెలిపారు. ఈ రకమైన స్ట్రోక్స్ చాలా తీవ్రంగా ఉండి, శాశ్వత అంగవైకల్యానికి దారితీస్తాయి.

### చికిత్స.. నివారణ

ఏఎఫ్ సంబంధిత పక్షవాతాన్ని నివారించడానికి యాంటీకాగ్యులెంట్లు (రక్తాన్ని పల్చబరిచే మందులు) అత్యంత ప్రభావవంతమైన మార్గం. “ఈ మందులు వాడటం ద్వారా ఏఎఫ్ వల్ల వచ్చే పక్షవాతాలలో 70 శాతం వరకు నివారించవచ్చు” అని డాక్టర్ గ్రాంగెర్ పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో గుండె లయను నియంత్రించే మందులు లేదా కాథెటర్ అబ్లేషన్ అనే ప్రక్రియ ద్వారా కూడా చికిత్స అందిస్తారు.

వయసు, జన్యుపరమైన కారణాలు ప్రమాదాన్ని పెంచినప్పటికీ, జీవనశైలి మార్పుల ద్వారా దీనిని నివారించవచ్చు లేదా ఆలస్యం చేయవచ్చు. రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం, ఆరోగ్యకరమైన బరువును పాటించడం, క్రమం తప్పని వ్యాయామం, ధూమపానానికి దూరంగా ఉండటం, ఆల్కహాల్ పరిమితం చేయడం వంటివి చాలా ముఖ్యం. పక్షవాతం వచ్చిన తర్వాత చికిత్సకు అయ్యే భారీ ఖర్చుతో పోలిస్తే, ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌ను ముందుగా గుర్తించి చికిత్స తీసుకోవడం ఎంతో మేలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఇండేన్ గుడ్‌న్యూస్.. బుక్ చేసిన 4 గంటల్లోనే గ్యాస్ డెలివరీ!

-‘ఇండేన్ ఎక్స్‌ట్రాలైట్ నౌ’ సేవ ప్రారంభం

-10 కిలోల తేలికైన కాంపోజిట్ సిలిండర్

-ఇండేన్ ఛోటూకూ ఎక్స్‌ప్రెస్ డెలివరీ

-నాలుగు నగరాల్లో సేవల ప్రారంభం

-త్వరలో మరిన్ని ప్రాంతాలకు విస్తరణ



ఎల్పీజీ వినియోగదారులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) కొత్త సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది. ‘ఇండేన్ ఎక్స్‌ట్రాలైట్ నౌ’ పేరుతో తేలికైన 10 కిలోల కాంపోజిట్ గ్యాస్ సిలిండర్‌ను ప్రవేశపెట్టడంతో పాటు, బుక్ చేసిన నాలుగు గంటల్లోనే ఇంటికే డెలివరీ చేసే సేవను ప్రారంభించింది. ప్రస్తుతం ఈ సేవను ఎంపిక చేసిన నాలుగు నగరాల్లో ప్రారంభించినట్లు సంస్థ ప్రకటించింది. సంప్రదాయ ఉక్కు సిలిండర్లతో పోలిస్తే కొత్త 10 కిలోల కాంపోజిట్ సిలిండర్ బరువు తక్కువగా ఉంటుంది. దీంతో దాన్ని మోయడం, తరలించడం, వినియోగించడం మరింత సులభమవుతుందని ఇండియన్ ఆయిల్ తెలిపింది. గృహ వినియోగంతో పాటు చిన్న వ్యాపార అవసరాలకు కూడా ఇది అనుకూలంగా ఉంటుందని పేర్కొంది. బుక్ చేసిన నాలుగు గంటల్లోనే సిలిండర్‌ను ఇంటికే అందించేలా కొత్త సేవను రూపొందించింది. ఈ సేవలో వినియోగదారులకు మరికొన్ని సౌకర్యాలు కూడా కల్పించారు. తమకు అనుకూలమైన డెలివరీ సమయాన్ని ఎంచుకునే అవకాశం కల్పించారు. డిజిటల్ విధానంలో సులభంగా బుక్ చేసుకునే సదుపాయం కూడా అందుబాటులో ఉంటుంది. దీంతో గ్యాస్ బుకింగ్ ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా మారుతుందని సంస్థ తెలిపింది. ప్రస్తుతం పుణే, గురుగ్రామ్, ఇండోర్, కోయంబత్తూరు నగరాల్లో ఈ కొత్త సేవ అందుబాటులో ఉంది. వినియోగదారుల స్పందనను బట్టి త్వరలో మరిన్ని నగరాలకు విస్తరించనున్నట్లు ఇండియన్ ఆయిల్ వెల్లడించింది.

అలాగే 5 కిలోల ఇండేన్ ఛోటూ సిలిండర్‌కు కూడా నాలుగు గంటల్లో డెలివరీ సేవను విస్తరించింది. చిన్న కుటుంబాలు, విద్యార్థులు, చిరు వ్యాపారులు ఎక్కువగా వినియోగించే ఈ సిలిండర్‌ను కూడా త్వరగా అందించేలా చర్యలు తీసుకుంది.

# మొక్కలకు నీళ్లు ఎప్పుడు పోస్తున్నారు?.. ఈ ఒక్క పొరపాటుతో అవి చనిపోవచ్చు!



మధ్యాహ్నం నీళ్లు పోస్తే నీటి వృథా

వేర్లకు చేరకముందే నీరు ఆవిరి

ఉదయం 5-9 గంటల మధ్య ఉత్తమ సమయం

రాత్రి తేమతో ఫంగస్ ముప్పు

చలికాలంలో మధ్యాహ్నమే అనుకూలం

నేల తేమ చూసి నీళ్లు పోయాలని సూచన

మొక్కలు ఆరోగ్యంగా పెరగాలంటే ఎరువులు, మంచి మట్టి మాత్రమే కాదు.. నీళ్లు పోసే సమయం కూడా కీలకం. చాలామంది సమయం దొరికినప్పుడల్లా మొక్కలకు నీళ్లు పోస్తుంటారు. కానీ ఎండ ఎక్కువగా ఉండే వేళలో నీళ్లు పోయడం వల్ల వాటికి మేలు కంటే నష్టమే ఎక్కువని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సరైన సమయంలో నీళ్లు పోస్తే మొక్కలు ఆరోగ్యంగా పెరగడమే కాదు.. నీటి వృథా కూడా తగ్గుతుంది.

### మధ్యాహ్నం నీళ్లు పోస్తే

ఎండ తీవ్రంగా ఉన్న మధ్యాహ్నం సమయంలో మొక్కలకు పోసిన నీటిలో చాలా వరకు వేర్ల వరకు చేరకముందే ఆవిరైపోతుంది. ఫలితంగా మొక్కలకు అవసరమైన తేమ అందదు. అంతేకాదు.. ఎక్కువ నీళ్లు పోసినా ఆశించిన ప్రయోజనం ఉండదు. నీటి బిల్లు పెరగడంతో పాటు నీటి వృథా కూడా జరుగుతుంది.

### ఉదయమే ఉత్తమం

వ్యవసాయ, ఉద్యాన నిపుణుల సూచనల ప్రకారం ఉదయం 5 నుంచి 9 గంటల మధ్య మొక్కలకు నీళ్లు పోయడం ఉత్తమం. ఈ సమయంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉండటంతో నీరు వేర్ల వరకు బాగా చేరుతుంది. ఆకులపై పడిన తేమ కూడా కొద్దిసేపటికే ఆరిపోతుంది. దీంతో శిలీంధ్రాలు, ఇతర వ్యాధులు సోకే ప్రమాదం తగ్గుతుంది.

### రాత్రి కూడా జాగ్రత్త

మధ్యాహ్నం కంటే రాత్రి మంచిదని చాలామంది భావిస్తారు. అయితే తేమ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఇది కూడా సమస్యలకు దారితీయొచ్చు. రాత్రంతా ఆకులు తడిగా ఉండటం వల్ల ఫంగస్, ఇతర వ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉంటుంది. అందుకే ఉదయం నీళ్లు పోయడానికే ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు.

### చలికాలంలో మాత్రం..

వేసవిలో వర్తించే నిబంధన చలికాలంలో మారుతుంది. చలి ఎక్కువగా ఉన్న రోజుల్లో మధ్యాహ్నం నీళ్లు పోయడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

అలా చేస్తే నీరు నేలలో బాగా ఇంకిపోతుంది. సాయంత్రం ఆలస్యంగా నీళ్లు పోస్తే గడ్డకట్టే పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంటుంది.

### సమయం కంటే అవసరమే ముఖ్యం

అయితే గడియారం చూసి మాత్రమే నీళ్లు పోయాల్సిన అవసరం లేదని ఉద్యాన నిపుణులు చెబుతున్నారు. ముందుగా నేలలో తేమ ఉందో లేదో పరీక్షించాలి. వేలు పెట్టి చూసినప్పుడు నేల పొడిగా అనిపిస్తేనే నీళ్లు పోయాలి. ఎండలో మొక్కలు వాడిపోతున్నట్లు కనిపిస్తే ఆ సమయంలో కూడా నీరు ఇవ్వొచ్చు. కానీ రోజూ మధ్యాహ్నం నీళ్లు పోయడం మాత్రం మంచిది కాదని సూచిస్తున్నారు.

# సినిమా న్యూస్



శీతాకాలంలో అవనీత్ కౌర్ హాట్ హాట్ గా ఉంది టెలివిజన్ తో పాటు, అవనీత్ సినిమాల వైపు కూడా అడుగుపెట్టింది. ఆమె చిన్న వయసులోనే అనేక ప్రాజెక్టులలో పనిచేసింది మరియు పెద్ద కలలను వెంటాడుతూనే ఉంది.

## అడ్వాన్స్ టికెట్ సేల్స్‌లో ఇండియా టాప్ -10 సినిమాలు

హాలీవుడ్ యాక్షన్ - సూపర్ హీరో చిత్రాలకు ఇండియా బాక్సాఫీస్ వద్ద ఉన్న క్రేజ్ అసాధారణంగా ఉందని మరోసారి రుజువైంది. -ది ఒడిస్సీ- తర్వాత ఇప్పుడు స్పైడర్ మేన్ హవా మొదలైంది. టామ్ హాలండ్ కథానాయకుడిగా నటించిన -స్పైడర్ మేన్: బ్రాండ్ న్యూ డే- చిత్రం భారత బాక్సాఫీస్ వద్ద ముందస్తు టికెట్ బుకింగ్స్‌లో సునామీ సృష్టిస్తోంది. ఈ చిత్రం విడుదలకి ఇంకా 3 రోజుల సమయం ఉండగానే.. దేశంలోని టాప్ నేషనల్ మల్టీప్లెక్స్ చైన్స్ అయిన పీవీఆర్ ఐనాక్స్, సినీపొలిస్‌లలో ఇప్పటికే 2.60 లక్షల టికెట్లు విక్రయమయ్యాయి. ప్రస్తుత ట్రెండ్ చూస్తుంటే.. విడుదల సమయానికి కేవలం నేషనల్ చైన్స్‌లోనే అడ్వాన్స్ టికెట్ల సంఖ్య 4 లక్షల మార్కును సులువుగా దాటేలా కనిపిస్తోంది. భారతదేశ వ్యాప్తంగా ఈ చిత్రం అన్ని ఫార్మాట్లలో కలిపి ఇప్పటివరకు రూ. 25 కోట్ల విలువైన ప్రీ-సేల్స్ (అడ్వాన్స్ బుకింగ్స్) నమోదు చేసి సరికొత్త చరిత్ర సృష్టించింది. వర్కింగ్ డే అయిన గురువారం రోజున విడుదలవుతున్నా.. ప్రేక్షకుల నుంచి అందుతున్న అసాధారణ స్పందన దృష్ట్యా తుది అడ్వాన్స్ బుకింగ్స్ మొత్తం రూ. 35 కోట్ల నుండి రూ. 40 కోట్లకు చేరుకునే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దేశీ మార్కెట్‌లో స్పైడర్‌మేన్ పాత్రకు ఉన్న అపారమైన ప్రజాదరణను ఈ గణాంకాలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన దృశ్యకావ్యం -ది ఒడిస్సీ- కూడా ఇటీవల భారత బాక్సాఫీస్ వద్ద అడ్వాన్స్ బుకింగ్స్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఈ చిత్రం విడుదలకాక ముందే భారతదేశంలో ముందస్తు టికెట్ విక్రయాల ద్వారా దాదాపు రూ. 10 కోట్ల అడ్వాన్స్ కలెక్షన్లను సాధించింది. ముఖ్యంగా ఐమ్యాక్స్, 4డిఎక్స్ వంటి ప్రీమియం స్క్రీన్‌లలో ఏకంగా 90,000 పైగా టికెట్లు విక్రయమై.. నోలన్ సినిమాలకు భారతదేశంలో ఉండే ప్రత్యేకమైన ఆదరణను చాటిచెప్పాయి ఈ రెండు చిత్రాలను మినహాయిస్తే.. భారతదేశంలో ఇప్పటివరకు ముందస్తు టికెట్ సేల్స్‌తో రాబట్టిన ఆదాయ పరంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి టాప్-10 హాలీవుడ్ సినిమాల వివరాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. భారతీయ బాక్సాఫీస్ వద్ద హాలీవుడ్




యాక్షన్, సూపర్ హీరో చిత్రాల ప్రభావం ఏ స్థాయిలో ఉందో వాటి ముందస్తు టికెట్ విక్రయాల (అడ్వాన్స్ బుకింగ్స్) లెక్కలు స్పష్టంగా నిరూపిస్తున్నాయి. ఈ జాబితాలో -అవెంజర్స్: ఎండ్‌గేమ్- ఏకంగా రూ. 100 కోట్లకు పైగా అడ్వాన్స్ కలెక్షన్లతో 25 లక్షలకు పైగా టికెట్లు (నేషనల్ చైన్స్‌లో 8.5 లక్షలు) విక్రయించి భారత్‌లో ఆల్-టైమ్ రికార్డుతో మొదటి స్థానంలో నిలిచింది. దాని తర్వాత -స్పైడర్ మేన్: నో వే హోమ్- రూ. 42 కోట్లతో (16.5 లక్షల టికెట్లు), -అవెంజర్స్: ఇన్ఫినిటీ వార్-రూ. 40 కోట్లకు పైగా (15 లక్షల టికెట్లు), -అవతార్: ది వే ఆఫ్ వాటర్- రూ. 40 కోట్ల (14.5 లక్షల టికెట్లు) అడ్వాన్స్ వసూళ్లతో తర్వాతి స్థానాల్లో నిలిచి బాక్సాఫీస్ వద్ద తమ సత్తా చాటాయి. అదేవిధంగా.. మార్వెల్ సిరీస్‌కు చెందిన -డాక్టర్ స్ట్రేంజ్ ఇన్ ది మల్టీవర్స్ ఆఫ్ మ్యాడ్‌నెస్- రూ. 30 కోట్ల అడ్వాన్స్ కలెక్షన్లు (11.5 లక్షల టికెట్లు) సాధించగా, క్రిస్టోఫర్ నోలన్ విజువల్ వండర్ -ఓపెన్‌హైమర్- రూ. 15 కోట్లతో (6.5 నుండి 7 లక్షల టికెట్లు) ఐమాక్స్ ప్రాధాన్యతతో అదరగొట్టింది. టామ్ క్రూజ్ యాక్షన్ డ్రామా -మిషన్ ఇంపాజిబుల్: డెడ్ రెకనింగ్- రూ. 12.5 కోట్లు (5 నుండి 5.5 లక్షల టికెట్లు), -థోర్: లవ్ అండ్ థండర్- రూ. 12 కోట్లకు పైగా (5.5 నుండి 6 లక్షల టికెట్లు) రాబట్టాయి. జాబితా చివరలో డిసి క్యారెక్టర్ చిత్రం -ది బాట్‌మ్యాన్- రూ. 9 కోట్లు (3.5 నుండి 4 లక్షల టికెట్లు) .. -ఫాస్ట్ ఎక్స్- రూ. 8.5 కోట్ల (3.2 నుండి 3.8 లక్షల టికెట్లు) అడ్వాన్స్ సేల్స్‌తో భారత్‌లో అత్యధిక ముందస్తు విక్రయాలు సాధించిన టాప్-10 హాలీవుడ్ చిత్రాలుగా నిలిచాయి. ఇండియన్ సినిమా మార్కెట్‌లో హాలీవుడ్ సినిమాల ప్రభావం రోజురోజుకూ పెరుగుతోంది. ముఖ్యంగా మన దేశీయ పెద్ద హీరోల చిత్రాలకు లభించే స్థాయిలో హాలీవుడ్ సినిమాలకు సైతం ఈ స్థాయిలో అడ్వాన్స్ బుకింగ్స్ , కలెక్షన్లు రావడం భారతీయ బాక్సాఫీస్ విస్తృతిని ప్రతిబింబిస్తోంది. ఇటీవలి కాలంలో నోలన్, కామెరూన్ వంటి దిగ్గజ దర్శకులు భారతదేశ మార్కెట్ గురించి విస్తృతంగా మాట్లాడుతున్నారంటే, మన మార్కెట్ సత్తా ఏంటో కూడా అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.

## వెంకీ ఆదర్శ కుటుంబం గ్లింప్స్.. ఎలా ఉందంటే..

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న ఆదర్శ కుటుంబం-హౌస్ నెం. 47 సినిమా నుంచి కొత్త గ్లింప్స్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో వెంకటేష్ పోషిస్తున్న చిట్టిబాబు పాత్రను ప్రేక్షకులకు పరిచయం చేస్తూ మేకర్స్ ఒక ఫన్ వీడియోను రిలీజ్ చేశారు. ఇందులో చిట్టిబాబు క్యారెక్టరైజేషన్, డైలాగ్ డెలివరీ చూస్తుంటే వెంకీ మార్క్ కామెడీ మళ్లీ స్క్రీన్ మీద చూడబోతున్నామని అర్థమవుతోంది. అప్పుడే కొత్తగా ఇల్లు చేసుకుంటారని అర్థమైంది అనడం చూస్తుంటే కామెడీ యాంగిల్ ను గట్టిగానే టచ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిన్న డైలాగ్ ఎక్స్ఛేంజ్‌తోనే సినిమాలో హీరో క్యారెక్టర్ ఎంత ఎంటర్టైనింగ్ గా ఉండబోతోందో త్రివిక్రమ్ హింట్ ఇచ్చారు. అలాగే నారా రోహిత్ ఆదర్శ కుటుంబం అని చెప్పడం మరో హైలెట్. అతని పాత్ర సినిమా కథలో చాలా కీలకం అని తెలుస్తోంది. ఇందులో వెంకటేష్ ఇద్దరు పిల్లల తండ్రిగా ఒక సాధారణ కుటుంబ పెద్ద పాత్రలో కనిపించనున్నారు. భార్య స్వర్ణ పాత్రలో శ్రీనిధి శెట్టి నటిస్తోంది. వీరిద్దరి కాంబినేషన్ చూస్తుంటే స్క్రీన్ మీద ఏదో కొత్త మ్యాజిక్ చేయబోతున్నారని కనిపిస్తోంది. ఇక సినిమా కథలో ఎప్పుడూ ఇంటి పనులతో బిజీగా ఉండే ఒక సగటు భర్త పాత్రలో వెంకటేష్ కనబరిచిన హావభావాలు ప్రతి ఒక్కరికీ ఈజీగా కనెక్ట్ అవుతాయి. నెక్స్ట్ అప్డేట్‌గా శ్రీనిధి శెట్టికి సంబంధించిన స్వర్ణ క్యారెక్టర్ ను కూడా పూర్తి స్థాయిలో పరిచయం చేయబోతున్నారు.




చూస్తున్న జంటగా వెంకీ శ్రీనిధి కనిపించారు.? కిచెన్ లో ఏసీ.. నువ్వు వంట చేసేటప్పుడు ఏసీ వేసుకుని హ్యాపీగా చేసుకోవచ్చు కదా అని హీరోయిన్ శ్రీనిధి శెట్టి సరదాగా అంటుంది. దానికి వెంకటేష్ చాలా స్టైలిష్‌గా ఎస్, ఐ యామ్ ది మ్యాన్ ఆఫ్ ది హౌస్ అని చెప్పడం హైలెట్ అవుతోంది. వాషింగ్ మిషన్ కూడా ఉంది కాబట్టి నీకు పని బాగా తగ్గిపోయినట్లే అని వెంకటేష్ ఫీల్ అవుతుంటాడు. నిజానికి ఇంట్లో వంటల నుంచి బట్టలు ఉతకడం వరకు అన్నీ అతనే చేసుకుంటూ, తనను తాను బాస్ గా ఫీల్ అయ్యే క్యారెక్టర్ లో వెంకీ కనిపించనున్నట్లు తెలుస్తోంది. ాశ్రీంశీ =ఘు - అడ్వాన్స్ టికెట్ సేల్స్‌లో ఇండియా టాప్ -10 సినిమాలు?ఇదే గ్లింప్స్ లో రఘు బాబుతో వెంకటేష్ చెప్పే డైలాగ్స్ సినిమాకు మరో హైలైట్. ఇంట్లో ఎవరేం పని చేసినా నచ్చదని, అందుకే అన్నీ తానే చూసుకుంటానని చిట్టిబాబు అనడం.. దానికి రఘు బాబు కౌంటర్ ఇస్తూ, ఆవిడకు ఏమీ రాదు కాబట్టి అన్నీ మీరే హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై ఎస్.రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో యువిన పార్వతి సంపూర్ణ పాత్రలో, రాజ్ ప్రజ్వల్ శర్వ పాత్రలో అలరించనున్నారు. ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో పాటు మంచి యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఈ ప్రాజెక్ట్ ను ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే మాక్సిమం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ టీమ్ పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా ఫాస్ట్ గా కంప్లీట్ చేస్తోంది. గతంలో నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి లాంటి కల్ట్ క్లాసిక్ సినిమాలకు త్రివిక్రమ్ రైటర్ గా పని చేసి వెంకటేష్ కు బ్లాక్ బస్టర్ హిట్స్ ఇచ్చారు. ఇప్పుడు స్వయంగా త్రివిక్రమ్ డైరెక్టర్‌గా ఈ ఆదర్శ కుటుంబం చిత్రాన్ని రూపొందిస్తుండటంతో ఆడియన్స్ లో ఎక్స్‌పెక్టేషన్స్ భారీగా ఉన్నాయి. అక్టోబర్ 2న థియేటర్లలోకి రానున్న ఈ ఫ్యామిలీ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ దగ్గర ప్రేక్షకులకు ఎలాంటి ఎక్స్ పీరియన్స్ ఇస్తుందో చూడాలి.

## కల్కి ఇంపాక్ట్ తర్వాత ప్రశాంత్ వర్మ ప్లాన్ వర్కౌట్ అవుతుందా?

ఇండియన్ సినిమా రేంజ్ ను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లడంలో మైథాలజికల్ కాన్సెప్ట్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయి. మన పురాణాల్లోని క్యారెక్టర్లను నేటితరం డైనమిక్ స్క్రీన్ ప్లేకి అనుగుణంగా ప్రెజెంట్ చేయడానికి ఫిల్మ్ మేకర్లు బాగా ఆసక్తి చూపిస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో భాగమయిన 'జై హనుమాన్' ప్రాజెక్ట్ కి సంబంధించి సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. ఈ బిగ్ కాన్వాస్ సినిమాలో రానా దగ్గుబాటి ఒక పవర్ ఫుల్ రోల్ లో కనిపించబోతున్నారని, ఆయన అశ్వత్థామ క్యారెక్టర్ చేయనున్నారని రూమర్స్ వస్తున్నాయి. ఇప్పటికే 'కల్కి 2898 ాణ' సినిమాలో అశ్వత్థామగా అమితాబ్ బచ్చన్ చేసిన పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులను ఏ స్థాయిలో మెప్పించిందో అందరూ చూశారు. ఆరడుగుల బుల్లెట్ లాంటి బాడీ లాంగ్వేజ్, బేస్ వాయిస్ తో అమితాబ్ ఆ పాత్రకు ప్రాణం పోశారు. దీంతో ఆడియన్స్ మైండ్ లో అశ్వత్థామ అనగానే ఒక స్ట్రాంగ్, విజువల్‌గా ఇంపాక్ట్ ఇచ్చే రాయల్ ఇమేజ్ ఫిక్స్ అయిపోయింది. ఇప్పుడు అదే క్యారెక్టర్ షేడ్స్ ను లేదా అంతటి పవర్ ఉన్న క్యారెక్టర్ ను 'జై హనుమాన్' లో చూపించాల్సి వస్తే, దానికి రానా కంటే బెస్ట్ ఆప్షన్ మరోకటి ఉండదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

రానా దగ్గుబాటి స్క్రీన్ ప్రజెన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. బాహుబలిలో భల్లాలదేవుడిగా ఆయన చూపించిన ఆరా, నెగిటివ్ షేడ్స్ లో కూడా పండించిన రాయల్ లుక్స్ ఇండియన్ వైడ్ ఆడియన్స్ కు బాగా గుర్తుండిపోయాయి. ఎలాంటి హెవీ క్యారెక్టర్ నైనా తన పర్సనాలిటీతో ఈజీగా హోల్డ్ చేయగల కెపాసిటీ రానాకు ఉంది. అందుకే ప్రశాంత్ వర్మ డిజైన్ చేస్తున్న డివైన్ వరల్డ్ లో రానా లాంటి పెర్ఫార్మర్ ఉంటే, ఆ క్యారెక్టర్ కి ఇచ్చే ఎలివేషన్ వేరే లెవెల్ లో ఉంటుందని చెప్పవచ్చు. కటౌట్ మాత్రమే కాకుండా, పురాణ పాత్రలకు అవసరమైన గంభీరమైన వాయిస్, డైలాగ్ డెలివరీ రానా దగ్గర పుష్కలంగా ఉన్నాయి. మైథాలజీ నేపథ్యం ఉన్న సినిమాల్లో నటీనటుల బాడీ లాంగ్వేజ్ చాలా కీలకం. రిషబ్ శెట్టి హనుమంతుడి పాత్రలో కనిపిస్తుండటంతో, ఆయన స్క్రీన్ ప్రజెన్స్ కు తగ్గట్టుగా నిలబడగల మరొక బలమైన క్యారెక్టర్ కథకు అవసరం. ఈ కాంబినేషన్ కు రానా కచ్చితంగా న్యాయం చేయగలరనే నమ్మకం ఫ్యాన్స్ లో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం పాన్ ఇండియా రేంజ్ లో గ్రాండ్ గా ప్లాన్ చేస్తున్న 'జై హనుమాన్' లో రానా ఎంట్రీ ఇస్తే, ప్రొడక్షన్ వాల్యూస్ తో పాటు బాక్సాఫీస్ క్రేజ్ కూడా రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. మైత్రి మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్ ను విజువల్ గా చాలా రిచ్ గా ప్రెజెంట్ చేయడానికి సిద్ధమవుతోంది. విజువల్ ఎఫెక్ట్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనులకు తగినంత సమయం కేటాయిస్తూ ప్రాజెక్ట్ ను పర్ఫెక్ట్ గా డిజైన్ చేస్తున్నారు. అయితే రానా నటిస్తున్నారనే వార్తలపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కానీ సోషల్ మీడియాలో వస్తున్న ఈ వార్తలు మాత్రం సినిమాపై అంచనాలను పెంచేస్తున్నాయి.



Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662